VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A., New Zealand)
QUALITY SERVICE SINCE 1997
AAERI MEMBER
QEAC No. E334
:1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
:91(40) 27628134, 27674037
:victoria.ashoknagar@gmail.com
://www.victoriaoverseas.com

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 323, పేజీలు - 08
బుధవారం, మే 13, 2026 వెల: 5 రూ/.
హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD

నీట్ యూజీ పరీక్ష రద్దు!

– వైద్య విద్యార్థులకు భారీ షాక్

న్యూఢిల్లీ / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) వైద్య విద్య ప్రవేశాల కోసం నీట్ 2026 పరీక్ష రాసిన విద్యార్థులకు గట్టి షాక్ తగిలింది. ముఖ్యంగా మే 3వ తేదీన నిర్వహించిన ఈ పరీక్షను రద్దు చేస్తున్నట్లు ఎన్టీఏ అధికారికంగా ప్రకటించింది. రాజస్థాన్‌లోని సికార్ వేదికగా జరిగిన ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగా కలకలం రేపడంతో విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే త్వరలోనే మళ్లీ ఈ పరీక్ష నిర్వహిస్తామని అందుకు సంబంధించిన పూర్తి వివరాలు కూడా త్వరలోనే వెల్లడిస్తామని తెలిపింది.

600 మార్కుల ప్రశ్నలు లీక్!

రాజస్థాన్ స్పెషల్ ఆపరేషన్ గ్రూప్ (ఎస్ఓజీ) జరిపిన దర్యాప్తులో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. పరీక్షకు సుమారు 42 గంటల ముందే వాట్సాప్ వేదికగా ఒక ప్రాక్టీస్ పేపర్ ప్రచారంలోకి వచ్చింది. అందులో ఉన్న ప్రశ్నలు, అసలు నీట్ ప్రశ్నపత్రంలోని ప్రశ్నలతో 600 మార్కుల వరకు సరిపోలడం గమనార్హం. కొన్ని ప్రశ్నలకు అయితే జవాబుల క్రమం కూడా అచ్చం ఒకేలా ఉండటం లీకేజీ నిజంగానే జరిగిందని తేల్చి చెప్పింది.

రూ. 20 వేల నుంచి రూ.2 లక్షల వరకు సేకరణ

కేరళలో ఎంబీబీఎస్ చదువుతున్న ఒక విద్యార్థి ద్వారా ఈ మెటీరియల్ సికార్‌లోని కోచింగ్ నెట్‌వర్క్‌లు, పీజీ హాస్టళ్లకు చేరినట్లు పోలీసులు గుర్తించారు. ఈ చేతిరాత ప్రశ్నల కోసం విద్యార్థుల నుంచి రూ. 20 వేల నుంచి రూ. 2 లక్షల వరకు వసూలు చేసినట్లు ఆధారాలు లభించాయి. ఇప్పటికే ఈ కేసులో పలువురు నిందితులను అరెస్ట్ చేశారు. ఈక్రమంలోనే పరీక్షను రద్దు చేసినట్లు ఎన్టీఏ తెలిపింది. ఈ నిర్ణయంతో అభ్యర్థులు ఆందోళన చెందవద్దని పారదర్శకంగా పరీక్షలు నిర్వహించడమే తమ లక్ష్యమని పేర్కొంది.

త్వరలోనే మళ్లీ పరీక్ష.. ఫీజు చెల్లించక్కర్లేదు!

పరీక్షా వ్యవస్థపై ఉన్న విశ్వాసాన్ని

2లో..

రంగంలోకి దిగిన సీబీఐ

నీట్ (యూజీ) 2026 ప్రశ్నాపత్రం లీక్ వ్యవహారానికి సంబంధించి సీబీఐ కేసు నమోదు చేసింది. కేంద్ర విద్యా శాఖ ఇచ్చిన లిఖితపూర్వక ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసింది. ఈ మేరకు అధికారులు వెల్లడించారు. మే 3వ తేదీన జరిగిన ఈ పరీక్షల్లో అక్రమాలు జరిగినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. దీంతో పరీక్షను రద్దు చేస్తున్నట్లు ఎన్టీఏ ప్రకటించింది. ఈ వ్యవహారంపై దర్యాప్తు చేయాలని కేంద్రం ఆదేశించడంతో, సీబీఐ రంగంలోకి దిగింది. నేరపూరిత కుట్ర, మోసం, ఇతర నేరాలకు సంబంధించి బీఎన్ఎస్‌లోని వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న రాజస్థాన్ పోలీసుల నుంచి సమాచారాన్ని సేకరించడానికి త్వరలో ఒక బృందాన్ని అక్కడకు పంపించనున్నారు. 2024లోని నీట్ పేపర్ లీక్ కేసులను కూడా సీబీఐ ఛేదించింది.

విజయ్ తొలి ప్రసంగం
అదుర్స్

- తమిళనాడు అసెంబ్లీ స్పీకర్‌గా జేసీడీ ప్రభాకర్ ఎన్నిక
- సభాపతిని కుర్చీలో కూర్చోబెట్టడంపై సోర్టీ చెప్పిన విజయ్
- తొలి ప్రసంగంతోనే అందర్నీ ఆకట్టుకున్న ముఖ్యమంత్రి

చెన్నై (ప్రశ్న న్యూస్) తమిళనాడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ తన తొలి ప్రసంగంతోనే ఆకట్టుకున్నారు. స్పీకర్ ఎన్నిక గురించి ఆయన మాట్లాడుతూ విజయ్ ఓ స్టోరీ చెప్పి నవ్వులు పూయించారు. మంగళవారం స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక నిర్వహించగా థౌజండ్‌లైట్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే జేసీడీ ప్రభాకర్ స్పీకర్‌గా, డిప్యూటీ స్పీకర్‌గా ఎం రవిశంకర్ ఏకగ్రీవంగా ఎన్నియ్యారు. స్పీకర్‌ను ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ తీసుకెళ్లి చైర్‌లో కూర్చోబెట్టారు. ఈ సందర్భంగా తమిళనాడు సీఎం మాట్లాడుతూ ఆ సంప్రదాయం వెనక ఉన్న కథను సరదాగా వివరించారు. "మనం అనుసరిస్తోన్న పార్లమెంటరీ

2లో..

ప్రతీ ఐకేపీ సెంటర్‌కు ఒక అధికారిని నియమించాలి

– రాష్ట్రంలో ధాన్యం సేకరణ ప్రక్రియ, పురోగతిపై సీఎం సమీక్ష

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మిషన్ మోడ్‌లో పనిచేస్తూ రాష్ట్రంలో ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కలెక్టర్లు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తేనే సమస్యలు తలెత్తవని, ఏ సమస్య వచ్చినా కలెక్టర్లు బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ధాన్యం సేకరణ ప్రక్రియ, పురోగతిపై ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.వివిధ జిల్లాల్లో ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో తలెత్తిన ఇబ్బందులు, సమస్యలపై కలెక్టర్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ముఖ్యమంత్రి గారు కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోళ్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఎప్పటికప్పుడు నివేదికలు పంపించాలని కలెక్టర్లను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూసుకోవాలి

2లో..

అసోం సీఎంగా హిమంత బిశ్వశర్మ ప్రమాణం

- హాజరైన పీఎం మోదీ కేంద్రమంత్రులు
- ప్రత్యేక ఆకర్షణగా సీఎం చంద్రబాబు నాయుడు

గౌహతి (ప్రశ్న న్యూస్) అసోంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. బీజేపీ నేత హిమంత బిశ్వశర్మ రెండోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. గౌహతిలోని ఖానాపరాలో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం అత్యంత అట్టహాసంగా జరిగింది.

2లో..

ట్రాన్స్‌జెండర్ల సంక్షేమంపై
కీలక నిర్ణయం

- వెల్ఫేర్ బోర్డులో కొత్త సభ్యుల నియామకం
- ప్రాంతాల వారీగా జిల్లా ప్రతినిధులుగా జిల్లా కలెక్టర్లు
- చంద్రబాబు సర్కార్ ఉత్తర్వులు జారీ

అమరావతి (ప్రశ్న న్యూస్) ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ స్టేట్ వెల్ఫేర్ బోర్డుకు కొత్త సభ్యులను నియమిస్తూ చంద్రబాబు సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. ట్రాన్స్‌జెండర్ హక్కుల పరిరక్షణ చట్టం-2019 ప్రకారం ఈ నియామకాలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.

2లో..

తప్పు చేస్తే నా కొడుక్కైనా
శిక్ష పడాల్సిందే

- భగీరథ్ కేసుపై బండి సంజయ్ కన్నీరు
- హిందూ ప్రజలే నా వాళ్లు అనుకున్నా
- నా కొడుకుతో నేను మాట్లాడలేదన్న బండి
- కన్నపేగు తల్లడిల్లిపోతుందని ఆవేదన

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో పెను సంచలనంగా మారిన బండి భగీరథ్ కేసుపై ఆయన తండ్రి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తాజాగా స్పందిస్తూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. కరీంనగర్‌లో నిర్వహించిన హిందూ ఏక్తా యాత్ర ర్యాలీలో పాల్గొన్న బండి సంజయ్, తన కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసుపై స్పందించారు. తన కుమారుడు ఏ తప్పూ చేయలేదని చెప్పాడని ఈ కేసు నుంచి నిర్దోషిగా బయటికి వస్తానని చెప్పినట్లు వెల్లడించారు. తన కుమారుడిని ఒక నేరస్థుడి లాగా చూపించే కుట్ర జరుగుతోందని ఆరోపించిన బండి సంజయ్ కన్నపేగు డిప్రెషన్‌లో ఉందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.
తన కుమారుడు బండి భగీరథ్ పై నమోదైన పోక్సో కేసుపై కేంద్రమంత్రి బండి సంజయ్ స్పందించారు.

2లో..

తల్లికి వందనం పథకానికి
78 లక్షల మంది అర్హులు

– ప్రక్రియ పూర్తి చేసినవారి ఖాతాల్లో జమ

అమరావతి (ప్రశ్న న్యూస్)ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం పథకం నిధులు మరికొన్ని రోజుల్లో లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసేందుకు సిద్ధమవుతోంది. 2026 విద్యాసంవత్సరానికి సంబంధించి అర్హులైన లబ్ధిదారుల జాబితా రూపకల్పన, నగదు జమ ప్రక్రియపై విద్యాశాఖ అధికారులు కసరత్తు వేగవంతం చేశారు. పేదరికంతో ఏ ఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడదనే ఉన్నత లక్ష్యంతో సాగుతున్న ఈ పథకం ద్వారా

2లో..

నామీద పెట్టిన పోక్సో కేసు కొట్టివేయండి

– హైకోర్టును ఆశ్రయించిన బండి భగీరథ్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో పెను సంచలనం సృష్టించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పోక్సో కేసు వ్యవహారం మరో మలుపు తిరిగింది. ఇప్పటికే తమను హనీట్రాప్ చేశారంటూ బండి భగీరథ్ కరీంనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా తాజాగా తెలంగాణ హైకోర్టుకు ఎక్కారు. తనపై పోలీసులు పెట్టిన పోక్సో కేసును కొట్టేయాలని ధర్మాసనాన్ని కోరారు. అయితే బండి భగీరథ్ దాఖలు చేసిన పిటిషన్ ఈనెల 14వ తేదీన హైకోర్టు వెకేషన్ బెంచ్ ముందు విచారణకు రానుంది. ప్రస్తుతం హైకోర్టుకు వేసవి సెలవులు ఉండటంతో

2లో..

కీలక నేతలతో కేసీఆర్ భేటీ

- ఎర్రవెల్లి ఫాంహౌస్ లో కీలక సమావేశం
- పార్టీ సంస్థాగత మార్పులు, భవిష్యత్తు కార్యాచరణపై దిశానిర్దేశం
- పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయడంపై ఫోకస్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన ఎర్రవెల్లి ఫాంహౌస్ లో కీలక సమావేశం జరిగింది. పార్టీ సంస్థాగత మార్పులు, భవిష్యత్తు కార్యాచరణపై ఈ భేటీలో స్పష్టమైన దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో, పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయడంపై కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయడం జిల్లా, నియోజకవర్గాల వారీగా పార్టీ ఇన్‌ఛార్జుల నియామకం, అలాగే అంతర్గత కమిటీల ఏర్పాటుపై

2లో..

జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత పంపిణీ

– విధివిధానాలను ఈ నెల 21న ఖరారు చేస్తామన్న మంత్రి పొంగులేటి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత పంపిణీ ప్రారంభంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటించారు. జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతను ప్రారంభించినట్టుగా

2లో..

జైలుకు వెళ్తారా.. రోజుకు రూ.500

– 'ఫీల్ ది జైల్' కార్యక్రమం ప్రారంభించిన గవర్నర్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) సాధారణంగా ఏదైనా నేరం చేసిన వారిని జైలుకు తరలిస్తూ ఉంటారు. బయటి ప్రపంచంతో సంబంధం లేకుండా వారు చేసిన తప్పులను తెలుసుకుని, పశ్చాతాపానికి గురై మళ్లీ అలాంటి తప్పులు చేయకుండా ఉండేందుకు దోషులుగా తేలిన వారికి కోర్టులు జైలు శిక్షలు విధిస్తూ ఉంటాయి. అయితే కొన్ని కేసుల్లో నేరం నిరూపణ కాకముందు కూడా అండర్ ట్రయల్ ఖైదీలను కూడా

2లో..

నీట్ యూజీ పరీక్ష రద్దు!

కాపాడేందుకు మళ్లీ పరీక్ష నిర్వహించాలని ఎన్టీఏ నిర్ణయించింది. ఈక్రమంలోనే రద్దయిన పరీక్షకు హాజరైన విద్యార్థులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని చెప్పింది. రీ ఎగ్జామ్ కోసం ఎలాంటి అదనపు రుసుము చెల్లించక్కర్లేదని పేర్కొంది. కొత్త పరీక్షా తేదీలను త్వరలోనే ఎన్టీఏ వెబ్‌సైట్‌లో ప్రకటిస్తామని పేర్కొంది. పరీక్షకు ముందు కొత్త అడ్మిట్ కార్డులను జారీ చేస్తామని కూడా వివరించింది. అయితే ప్రస్తుతం ఈ కేసు సీబీఐ చేతుల్లోకి వెళ్లింది. అవకతవకలకు పాల్పడిన నెట్‌వర్క్‌ను కూకటివేళ్లతో తొలగించేందుకు సీబీఐ దర్యాప్తు వేగవంతం చేసింది.

విజయ్ తొలి ప్రసంగం అదుర్స్

విధానాలు, సంప్రదాయాలు ఎక్కువ శాతం బ్రిటన్ నుంచి స్వీకరించినవే. తొలినాళ్లలో స్పీకర్ పదవిని బ్రిటన్‌లో అత్యంత ప్రమాదకరంగా భావించేవారు. ఎందుకంటే పార్లమెంట్ నిర్ణయాలను బ్రిటన్ రాజుకు తెలియజేయాల్సిన బాధ్యత సభాపతిదే. అలాగే రాజు ప్రతిపాదనలను పార్లమెంట్ వ్యతిరేకించినా ఆ విషయాన్ని చెప్పే బాధ్యత కూడా ఆయనదే. ఒకవేళ ఆ ప్రక్రియలో తనకు వ్యతిరేకంగా, పక్షపాతం ఉందని రాజు భావిస్తే స్పీకర్‌కు శిక్ష కఠినంగా ఉండేదట. ఒక్కోసారి మరణశిక్ష సైతం విధించవచ్చు అందుకే ఎవరూ స్పీకర్ పదవిని చేపట్టడానికి ముందుకొచ్చేవారు కాదు ఈ నేపథ్యంలో అటువంటి పదవికి ఎన్నికైన వ్యక్తిని బలవంతంగా ఆ కుర్చీలో కూర్చోబెట్టేవారు. నేటికీ ఆ సంప్రదాయం కొనసాగుతోంది" అని విజయ్ చెప్పుకొచ్చారు.తమిళనాడు శాసనసభలో స్పీకర్‌ను ఛైర్ వద్దకు తీసుకెళ్లే బాధ్యతను ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్‌కు అప్పగించారు. ఇక, సభా కార్యకలాపాలు ప్రజాస్వామ్యానికి అద్దం పట్టేలా ఉండాలని విజయ్ ఆశించారు. ఆయన చమత్కారంగా చెప్పినా ఈ కథ వెనక ఒక సందేశం ఉంది. సాధారణంగా అధికార పక్షం నుంచి స్పీకర్ ఎన్నికైనా ఆయన తటస్థంగా వ్యవహరిస్తారు. సభ కార్యకలాపాలు సజావుగా సాగేలా, మర్యాద కొనసాగేలా చూడటం ఆయన బాధ్యత. సభలో పార్టీల బలం ఎలా ఉన్నప్పటికీ, అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను సభ సమానంగా పరిగణించాలి. "ఇక్కడ అందరూ సమానమే ఒక్క సభ్యుడు ఉన్న పార్టీ అయినా, అత్యధిక సంఖ్యలో ఉన్న టీవీకే సభ్యులు అయినా, అందరినీ సమానంగా చూడాలి. మంచి ఆలోచనలను స్వీకరించి, చెడును తిరస్కరిస్తూ, ఈ సభ హుందాగా పనిచేయాలి మనషులను గౌరవించడం వంటి మంచి విలువలను రాజకీయాలకు అతీతంగా నెలకొల్పాలి. తమిళ సంస్కృతిని ప్రతిబింబించాలి" అని ఆయన అన్నారు. స్పీకర్, డిప్యూటీ స్పీకర్ సభ సంప్రదాయాలను, వైభవాన్ని, గౌరవాన్ని కాపాడతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, విజయ్ ప్రసంగం నెట్టింట వైరల్ అవుతోంది. అది నిజమా.? అంటూ పలువురు ఆరా తీస్తున్నారు.

ట్రాన్స్‌జెండర్ల సంక్షేమంపై కీలక నిర్ణయం

ప్రాంతాల వారీగా కలెక్టర్ల నియామకం

రాష్ట్రంలోని ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు ప్రాతినిధ్యం కల్పించేలా కలెక్టర్లను ప్రభుత్వం నామినేట్ చేసింది. విశాఖపట్నం కలెక్టర్‌ను ఆంధ్ర ప్రాంతానికి ప్రతినిధిగా నియమించగా, తిరుపతి కలెక్టర్‌ను రాయలసీమ ప్రాంతానికి ప్రతినిధిగా నియమించింది. ఈ నిర్ణయం ద్వారా ప్రాంతీయ స్థాయిలో ట్రాన్స్‌జెండర్ సమస్యలు, సంక్షేమ కార్యక్రమాల అమలు మరింత సమర్థవంతంగా జరుగుతాయని ప్రభుత్వం భావిస్తోంది.

ట్రాన్స్‌జెండర్ ప్రతినిధులకు అవకాశం..

ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ స్టేట్ వెల్ఫేర్ బోర్డులో నామినేట్ సభ్యులుగా ముగ్గురు ట్రాన్స్‌జెండర్ ప్రతినిధులకు అవకాశం కల్పించింది. కోట ప్రేమ్ సాగర్ రాయ్, నక్క జీవన్ కుమారి, బోను దుర్గలను బోర్డు సభ్యులుగా నియమించింది. ఈ నియామకాల ద్వారా ట్రాన్స్‌జెండర్లకు సంబంధించిన సమస్యలు నేరుగా ప్రభుత్వ దృష్టికి వెళ్లే అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

రెండేళ్ల పదవీకాలం

ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం, నియమిత సభ్యుల పదవీకాలం రెండేళ్ల పాటు ఉంటుంది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ నియామకాలు అమల్లో ఉంటాయని ఏపీ సర్కార్ స్పష్టం చేసింది.

జీఓ ఎంఎస్ నంబర్14 విడుదల

మహిళా, శిశు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జీఓ ఎంఎస్ నంబర్14 విడుదల చేసింది. ట్రాన్స్‌జెండర్ల సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఈ ఉత్తర్వుల్లో పేర్కొంది.

ట్రాన్స్‌జెండర్ సంక్షేమానికి ప్రాధాన్యం

రాష్ట్ర ప్రభుత్వం ట్రాన్స్‌జెండర్లకు విద్య, ఉపాధి, ఆరోగ్యం, సామాజిక భద్రత వంటి అంశాల్లో మరింత సహకారం అందించేందుకు చర్యలు చేపడుతోంది. ట్రాన్స్‌జెండర్ హక్కుల పరిరక్షణ చట్టం-2019 అమల్లో భాగంగా సంక్షేమ బోర్డు కీలక పాత్ర పోషించనుంది. సమాజంలో ట్రాన్స్‌జెండర్లకు సమాన హక్కులు, గౌరవం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు.

అసోం సీఎంగా హిమంత బిశ్వశర్మ ప్రమాణం

గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య సీఎం హిమంత బిశ్వ శర్మతో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం రామేశ్వర్ తేలి, అతుల్ బోరా, చరణ్ బోరా, అజంతా నియోగ్ వంటి కీలక నేతలతో మంత్రులుగా గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోడీతోపాటు కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డాలతోపాటు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

అలాగే యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, నాగాలాండ్ సీఎం నెయిఫియు రియోతోపాటు ఎన్డీఏ కూటమికి చెందిన ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, డిప్యూటీ సీఎంలు సైతం ఈ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన హిమంత బిశ్వ శర్మకు అభినందనలు తెలియజేశారు.

రెండోసారి సీఎంగా హిమంత బిశ్వశర్మ

ఇకపోతే ఇటీవల అసోం రాష్ట్రంలో 126 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల ఫలితాలు మే 4న వెల్లడయ్యాయి. అయితే ఎన్డీఏ కూటమి అత్యధికంగా 102 స్థానాల్లో గెలుపొందింది. దీంతో బీజేపీ ముఖ్యమంత్రి పీఠాన్ని కైవసం చేసుకుంది. దీంతో రెండోసారి ముఖ్యమంత్రిగా హిమంత బిశ్వశర్మ మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యేందుకు సీఎం చంద్రబాబు నాయుడు గౌహతి విమానాశ్రయానికి సోమవారం రాత్రి చేరుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఘన స్వాగతం లభించింది.

నామీద పెట్టిన పోక్సో కేసు కొట్టివేయండి

ఈ పిటిషన్ వెకేషన్ బెంచ్ ముందుకు వెళ్లనుంది. మరోవైపు ఈ కేసులో సిట్ అధికారులు మరింత లోతైన దర్యాప్తును చేస్తున్నారు. ఈ కేసులో పోలీసులు చర్యలు తీసుకునేందుకు ఆలస్యం అవుతోందంటూ వస్తున్న ఆరోపణలపై తీవ్రంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం రోజున డీజీపీ సీవీ ఆనంద్‌కు కీలక ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. సీఎం ఆదేశాలతో వెంటనే రంగంలోకి దిగిన పోలీస్ ఉన్నతాధికారులు కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ నేతృత్వంలో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్)ను ఏర్పాటు చేసి విచారణ జరుపుతున్నారు.ఈ క్రమంలోనే బాధితురాలి స్టేట్‌మెంట్‌ను ఇప్పటికే తీసుకున్నారని మరిన్ని విషయాల కోసం మరోసారి వారి నుంచి స్టేట్‌మెంట్ తీసుకుంటామని సిట్ చీఫ్ రితిరాజ్ వెల్లడించారు. ప్రస్తుతం ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి భగీరథ్ ఆచూకీ కనిపించడం లేదని తప్పకుండా పట్టుకుంటామని తేల్చి చెప్పారు.

బాధితురాలికి, ఆమె కుటుంబానికి న్యాయం చేయాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని తేల్చి చెప్పారు. తన 17 ఏళ్ల కుమార్తెను బండి భగీరథ్ వేధిస్తున్నాడని బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 8వ తేదీన పోక్సో కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఈ కేసులో అన్ని ఆధారాలను సేకరిస్తున్నామని ఒకవేళ బండి భగీరథ్‌పై నేరం రుజువైతే కచ్చితంగా అరెస్ట్ చేస్తామని వెల్లడించారు.

ఇక ఆ మైనర్ బాలిక, ఆమె తల్లి కలిసి తనను హనీట్రాప్ చేశారని డబ్బుల కోసం బెదిరింపులకు దిగుతున్నారంటూ బండి భగీరథ్ ఈనెల 8వ తేదీనే కరీంనగర్ పోలీసులకు ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఇప్పుడు బండి భగీరథ్ హైకోర్టును ఆశ్రయించడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ పిటిషన్‌పై హైకోర్టు ఏం తీర్పు ఇస్తుందో ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠగా మారింది.

ప్రతీ ఐకేపీ సెంటర్‌కు ఒక అధికారిని నియమించాలి

'కొనుగోలు కేంద్రాల్లో అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించాలి. గన్నీ బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు గోడౌన్లకు తరలించాలి. ధాన్యం లోడ్ తరలించేందుకు ఒప్పందం మేరకు సరిపడా లారీలను అందుబాటులో ఉంచని కాంట్రాక్టర్లను ఉపేక్షించరాదు. అవసరమైతే అలాంటి వారిపై క్రిమినల్ కేసులకూ వెనకాడొద్దు'అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.'ధాన్యం లోడింగ్ విషయంలో జాప్యం జరగకుండా స్థానికంగా ఉన్న హమాలీలను గుర్తించి వారితో పని చేయించుకోవాలి. ధాన్యం లోడ్ చేసిన వెంటనే రైతులకు రశీదు అందేలా చర్యలు తీసుకోవాలి. అలా చేయడం వల్ల తాలు, తరుగు పేరుతో అక్రమాలు జరగకుండా చూడొచ్చు'అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు.

గౌడౌన్లకు ధాన్యం తరలించాలి

'లారీల కొరత ఉంటే దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో ట్రాక్టర్లు, ఇతర వాహనాలను వినియోగించాలని, ధాన్యం తరలించడానికి అవసరమైన వాహనాలను అందుబాటులో ఉండేలా చూడాలి'అని ఈ సందర్భంగా రవాణా శాఖ కమిషనర్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.'పలు ప్రాంతాల్లో గోదాముల సమస్య ఉన్నట్లు తెలుస్తోంది. అలాంటి ప్రాంతాల్లో అవసరాన్నిబట్టి తాత్కాలిక ఏర్పాట్లు చేసుకోవాలి. గోడౌన్స్ సమస్య ఉన్న ప్రాంతాల్లో అవసరాన్ని బట్టి తాత్కాలిక ఏర్పాట్లు చేసుకోవాలి. అవసరమైన చోట రైతుబజార్లు, ఫంక్షన్ హాళ్లను అందుబాటులోకి తీసుకుని ధాన్యాన్ని తరలించాలి. వెసులుబాటు ఆధారంగా అక్కడినుంచి గోడౌన్లకు తరలించేలా ప్రణాళికలుండాలి' అని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

ప్రతీ ఐకేపీ సెంటర్‌కు ఒక అధికారిని నియమించాలి

'ప్రాంతాల వారిగా సమస్య తీవ్రతను గుర్తించి జిల్లా కలెక్టర్లు సరైన చర్యలు తీసుకోవాలని, ప్రతి అధికారి జవాబుదారితనంతో వ్యవహరించాల్సిందేనని స్పష్టం చేశారు. నిర్లక్ష్యం వహించే అధికారులు, కలెక్టర్లపై చర్యలకు ప్రభుత్వం వెనకాడదని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. 'మొక్కజొన్న పంట ఎక్కువగా వచ్చే జిల్లాల కలెక్టర్లు కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలి. ఎక్కడా రైతులకు ఇబ్బందులు కలగొద్దు. అవసరమైన చోట పోలీస్ సహాయం తీసుకుని కలెక్టర్లు ధాన్యం సేకరణ సాఫీగా జరిగేలా చూడాలని ఆదేశించారు.'అకాల వర్షాల సమయంలో రైతులకు నష్టం జరగకుండా శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. ఇలాంటి సమయాల్లో ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాలిన్లను రైతులకు అందుబాటులో ఉంచాలి. వాతావరణ శాఖ సూచనల ఆధారంగా ఎప్పటికప్పుడు రైతులను అప్రమత్తం చేసేందుకు మండల స్థాయిలో ఒక ప్రత్యేక అధికారిని నియమించాలి. వాతావరణ సూచనలను రైతులకు చేరవేసేందుకు ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి. ప్రతీ ఐకేపీ సెంటర్‌కు ఒక అధికారిని నియమించాలి. ప్రతి రైస్‌మిల్లు వద్ద ఒక బాధ్యతాయుతమైన అధికారిని నియమించి పర్యవేక్షించాలి'అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్క, అడ్లూరి శ్రీహరి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎస్ కే రామకృష్ణారావుతోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత పంపిణీ

తెలిపారు. ఆదిలాబాద్‌లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని చెప్పారు. రెవెన్యూ, గృహనిర్మాణ అంశాలపై ప్రజాప్రతినిధులతో జిల్లాల వారీగా నిర్వహిస్తున్న సమీక్షా సమావేశాల పరంపరలో భాగంగా హైదరాబాద్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, హైదరాబాద్ ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి మహమ్మద్ అజారుద్దీన్, శాసనమండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలోని పేదల సొంత ఇంటి కలను నెరవేర్చే సంకల్పంతో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన ఇందిరమ్మ గృహనిర్మాణ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ మొదటి దశ దాదాపు పూర్తి కావస్తుండటంతో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రెండో విడత ప్రారంభంపై దృష్టి సారించామని తెలిపారు.

రాష్ట్ర అవతరణ దినోత్సవం అయిన జూన్ 2న ఆదిలాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడతను లాంఛనంగా ప్రారంభిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన విధివిధానాలను మే 21న జరగనున్న మంత్రివర్గ సమావేశంలో చర్చించి, ఖరారు చేస్తామని పేర్కొన్నారు.గత ప్రభుత్వానికి అనాలోచిత నిర్ణయం వల్ల డబుల్ బెడ్రూమ్ ఇళ్లను హైదరాబాద్ నగరానికి చాలా దూరంగా నిర్మించారని తద్వారా తలెత్తిన సమస్యలు నేడు స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు. ఇలాంటి తప్పులు పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రస్తుతం పేద ప్రజలు నివసిస్తున్న ప్రాంతాలకు 5 నుంచి 8 కిలోమీటర్ల పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. నియోజకవర్గాలను యూనిట్‌గా తీసుకుని భూమిని గుర్తించి, ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.హైదరాబాద్ నగరానికి 20 నుంచి 30 కిలోమీటర్ల దూరంలో నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇళ్లు పొందిన లబ్ధిదారులు అది వారి జీవనోపాధిని ప్రభావితం చేస్తున్నందున అక్కడ నివసించడానికి ఇష్టపడటం లేదని క్షేత్రస్థాయి అధ్యయనాలలో వెల్లడైందని మంత్రి పొంగులేటి తెలిపారు.

ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని అదే నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ భూములు, మురికివాడలు, భూదాన్ భూములు, గత పథకాల కింద నిర్మించి ఇళ్లు శిథిలావస్థలో ఉన్న ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియలో ప్రజాప్రతినిధులను కూడా భాగస్వాములను చేయాలని ఆయన ఆదేశించారు. డబుల్ బెడ్రూమ్ ఇళ్ల కేటాయింపు కోసం యుద్ధ ప్రాతిపదికన ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. పూర్తయిన ఇళ్లతో పాటు వివిధ నిర్మాణ దశలలో ఉన్న ఇళ్ల లబ్ధిదారులను ఈ నెలాఖరులోగా గుర్తించాలని చెప్పారు. ఈ డబుల్ బెడ్రూమ్ ఇళ్లకు కాలనీల నుంచి 5 నుంచి 8 కిలోమీటర్ల పరిధిలో నివసించే వారిని మాత్రమే ఎంపిక చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే పూర్తయిన ఇళ్లలో లబ్ధిదారులు నివసించేలా చూడాలని అక్కడ తాగునీరు, మురుగునీటి పారుదల, విద్యుత్ వంటి ప్రాథమిక సౌకర్యాల కల్పనను వేగవంతం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.హైదరాబాద్ పరిధిలో ఇంటి స్థలాలు ఉన్న అర్హులైన లబ్ధిదారులకు ఈ నెలాఖరులోగా ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రాలను పంపిణీ చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. జిల్లా గృహ నిర్మాణ ప్రాజెక్ట్ డైరెక్టర్లు మరింత చురుకుగా పనిచేసి తమ పనితీరును మెరుగుపరుచుకోవాలని ఆయన కోరారు. తమ తమ అధికార పరిధిలో గతంలో నిర్మించిన అన్ని జేఎన్ఎన్యూఆర్ఎం, రాజీవ్ గృహకల్ప, వాంబే గృహ నిర్మాణ కాలనీలను సందర్శించాలని ఆయన పీడీలను ప్రత్యేకంగా ఆదేశించారు. ప్రభుత్వ భూమిలో అంగుళం కూడా ఆక్రమణను సహించబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హెచ్చరించారు.

జైలుకు వెళ్తారా..
రోజుకు రూ.500

జైలులో ఉంచుతారు. అయితే చాలా మంది జైలు ఎలా ఉంటుంది, అందులో ఏమేం ఉంటాయి, ఖైదీలు ఎలా ఉంటారు, వారి రోజువారీ దినచర్య ఏంటి, జైలులో ఏం సౌకర్యాలు ఉంటాయి, ఏం అందుబాటులో ఉండవు అనే విషయాలు తెలుసుకోవాలని చాలా కోరికగా ఉంటుంది. కానీ అందరికీ జైలులోకి వెళ్లేందుకు అనుమతి ఉండదు.తెలంగాణ జైళ్ల శాఖ చంచల్‌గూడ సెంట్రల్ జైలులో మంగళవారం ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. సామాన్యులు కూడా జైలు జీవితాన్ని ప్రత్యక్షంగా అనుభూతి చెందేలా 'ఫీల్ ది జైల్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇదే కాకుండా జైళ్ల చరిత్రను కళ్లకు కట్టినట్లు వివరించే 'జైల్ మ్యూజియం'ను కూడా అందుబాటులోకి తీసుకువచ్చారు. తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా.. రాష్ట్ర జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా సహా పలువురు ఉన్నతాధికారులు ముఖ్య అతిథులుగా హాజరై ఈ రెండింటినీ ప్రారంభించారు.ఈ క్రమంలోనే జైలు మ్యూజియంలో ఉన్న వస్తువులను, ఫీల్ ది జైల్ కోసం ఏర్పాటు చేసిన స్పెషల్ బ్యారక్‌లను గవర్నర్, జైళ్ల శాఖ డీజీ పరిశీలించారు. కోపం, బాధతో క్షణికావేశంలో పొరపాటున కూడా నేరాలు చేస్తే జీవితం ఎలా మారిపోతుందో.. జైలులో 4 గోడల మధ్య స్వేచ్ఛ లేకుండా బతకడం ఎంత కష్టమో తెలియజేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు జైళ్ల శాఖ ఉన్నతాధికారులు వివరించారు. మరీ ముఖ్యంగా యువత.. నేరాలు చేయకుండా అవగాహన కల్పించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశమని వెల్లడించారు. ఇక ఈ ఫీల్ ది జైల్ విధానంలో ఎవరైనా సామాన్యులు రూ.500 ఫీజు చెల్లిస్తే వారిని జైలులో ఒక రోజు పాటు ఖైదీలా గడిపేందుకు అవకాశం కల్పించనున్నట్లు జైలు అధికారులు వెల్లడించారు. ఖైదీలు వేసుకునే బట్టలు వేసుకుని వాళ్లు ఉండే బ్యారక్‌లోనే ఉంటూ జైలు రూల్స్ ప్రకారం అక్కడి అధికారులు పెట్టే భోజనాన్ని తిని జైలు జీవితాన్ని అనుభవించవచ్చని పేర్కొన్నారు.ఇక చంచల్‌గూడ జైలు ప్రాంగణంలో మొదలైన జైల్ మ్యూజియం అక్కడికి వచ్చే సందర్శకులను బాగా ఆకర్షిస్తోంది. నిజాం కాలంలో నిర్మించిన చంచల్‌గూడ జైలుకు సంబంధించిన చరిత్ర అప్పటి ఖైదీలకు వేసిన సంకెళ్లు, ఆయుధాలు, ఉరి తాడు, పాత రికార్డులు వంటి ఎన్నో వస్తువులను ఆ మ్యూజియంలో అందుబాటులో ఉంచారు. సమాజాన్ని నేర రహితంగా మార్చే ప్రక్రియలో భాగంగానే జనాల్లో మార్పు తీసుకువచ్చేందుకే ఈ ఫీల్ ది జైల్, జైలు మ్యూజియంలను అందుబాటులోకి తెచ్చినట్లు జైలు అధికారులు స్పష్టం చేశారు.

తప్పు చేస్తే నా కొడుక్కైనా శిక్ష పడాల్సిందే

తాను ఏ దారిలో వెళుతున్నానో అదే దారిలో తన భార్య కూడా వస్తోందన్నారు. తన దగ్గర కంటే తన భార్య దగ్గరకే కార్యకర్తలు ఎక్కువగా వెళ్తారని చెప్పారు. ఈరోజు తన భార్య డిప్రెషన్ లోకి వెళ్లిందని తల్లడిల్లిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు.తప్పు చేసిన వారు ఎవరైనా శిక్ష అనుభవించాల్సిందేనని తేల్చి చెప్పిన బండి సంజయ్ చట్టం ముందు అందరూ సమానులేనని స్పష్టం చేశారు. తప్పు చేసినవారిని సమర్థించేదిలేదని వెల్లడించారు. తన కుటుంబంపై ప్రత్యక్షంగా, పరోక్షంగా దాడి చేస్తున్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బండి సంజయ్‌ని గెలికారని తనను, తన కుటుంబాన్ని ఇబ్బంది పెట్టినవాళ్లను ఒక్కర్ని కూడా వదిలిపెట్టే ప్రసక్తే లేదని తీవ్ర హెచ్చరికలు చేశారు. ఆంజనేయస్వామి తోకకు నిప్పు పెడితే లంకను మొత్తం దహించి వేసినట్లు తనకు పెట్టిన నిప్పు వారికే అంటుకుంటుందని బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తనకు పెట్టిన నిప్పుతో దళారుల వ్యవస్థ, కుటుంబ వ్యవస్థ, అవినీతి వ్యవస్థను దహనం చేస్తానని తేల్చి చెప్పారు. శ్రీరామచంద్రుడి అంతటి వ్యక్తికే అరణ్యవాసం తప్పలేదని పేర్కొన్నారు. తన గుండె మీద కాషాయం జెండా ఉందని తన తల మీద అమ్మవారి ఆశీస్సులు ఉన్నాయని బండి సంజయ్ చెప్పారు.ప్రజలే తన కుటుంబమని భావించానని తన కుటుంబం కంటే ప్రజల కోసమే ఎక్కువ సమయం కేటాయించినట్లు చెప్పిన బండి సంజయ్ తన కుమారుడికి సమయం కేటాయించలేదని, కనీసం మాట్లాడలేదని పేర్కొన్నారు. అదే తాను పొరపాటు చేశానని, తప్పు చేశానని ఈ సందర్భంగా బీజేపీ కార్యకర్తలకు క్షమాపణలు చెబుతున్నట్లు వెల్లడించారు. దయచేసి తప్పుడు ప్రచారాలని నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. తప్పు చేసింది ఎవరైనా, తన కుమారుడైనా వదిలిపెట్టేది లేదని చెప్పిన బండి సంజయ్ కుట్రలు, కుతంత్రాలతో తన కుటుంబాన్ని బజారున పడేశారని ఆరోపించారు.

తల్లికి వందనం పథకానికి
78 లక్షల మంది అర్హులు

ఈ ఏడాది లక్షలాది కుటుంబాలకు ఆర్థిక ఊరట కలగనుంది.

78 లక్షల మంది అర్హులు

ప్రభుత్వ గణాంకాల ప్రకారం, ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా సుమారు 78 లక్షల మంది విద్యార్థులను తల్లికి వందనం పథకానికి ప్రాథమికంగా అర్హులుగా తేల్చారు. పాఠశాలల నుంచి సేకరించిన విద్యార్థుల డేటాను ఇప్పటికే క్రోడీకరించి, తుది వడపోత కోసం క్షేత్రస్థాయి అధికారులకు పంపారు. ప్రస్తుతం గ్రామ, వారు సచివాలయాల్లోని సంక్షేమ కార్యదర్శులు ఈ వివరాలను నిశితంగా పరిశీలిస్తున్నారు. ఈ తనిఖీ ప్రక్రియలో భాగంగా, విద్యార్థుల హాజరు, కుటుంబ ఆర్థిక స్థితిగతులు, ఇతర అర్హత ప్రమాణాలను సరి చూస్తున్నారు. అనర్హులను తొలగించి, నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయడమే లక్ష్యంగా ఈ పరిశీలన సాగుతోంది. ఈ ప్రక్రియ పూర్తి అయిన వెంటనే అర్హుల తుది జాబితాను విడుదల చేసి, ముఖ్యమంత్రి చేతుల మీదుగా నగదును విడుదల చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా పాఠశాలలకు వెళ్లడం మానేయకూడదనేది ఈ పథకం ప్రధాన ఉద్దేశం. తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలకు పంపేలా ప్రోత్సహించడానికి, వారి విద్యా అవసరాల కోసం ప్రభుత్వం నేరుగా తల్లుల ఖాతాల్లోనే నగదును జమ చేస్తోంది. రాష్ట్రంలో అక్షరాస్యత శాతాన్ని పెంచడానికి, డ్రాపౌట్స్ సంఖ్యను తగ్గించడానికి తీసుకున్న ఒక సామాజిక విప్లవం.

ఖాతాల్లో డబ్బులు పడాలంటే మీరు చేయాల్సిన పనులు ఇవే !

తల్లికి వందనం నిధులు ఎటువంటి సాంకేతిక అడ్డంకులు లేకుండా నేరుగా ఖాతాల్లో జమ కావాలి అంటే లబ్ధిదారులు కొన్ని ముఖ్యమైన చర్యలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. మీ బ్యాంకు ఖాతా యాక్టివ్‌గా ఉంచుకోవాలి. అలా ఉందో లేదో చూడాలి. చాలా కాలం నుంచి లావాదేవీలు జరపని ఖాతాలు ఇన్ యాక్టివ్ అయ్యే అవకాశం ఉంది. విద్యార్థి తల్లి బ్యాంక్ ఖాతాకు ఆధార్ నెంబర్ తప్పనిసరిగా లింక్ అయ్యి ఉండాలి. ఎన్‌పీసీఐ మ్యాపింగ్ కీలకమైన అంశం. ప్రభుత్వ పథకాల నగదు డైరెక్ట్‌గా బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా అందాలంటే, ఖాతాకు ఎన్‌పీసీఐ మ్యాపింగ్ పూర్తి అయి

భవిష్యత్ సాంకేతిక రంగాల్లో యువతకు భారీ అవకాశాలు

- డీప్ టెక్ స్కిల్లింగ్‌తో అందుబాటులోకి ప్రపంచ స్థాయి టెక్నాలజీ - టెక్నాలజీ డే సందర్భంగా ఏపీలో భారీ డీప్

- టెక్ స్కిల్లింగ్ మిషన్‌ఔఖుఇఒ పరీక్షల్లో సత్తా చాటిన ఏపీ విద్యార్థులకు అభినందనలు

- నేషనల్ టెక్నాలజీ డే సందర్భంగా ఎక్స్ వేదికగా తన అభిప్రాయాలు పంచుకున్న సీఎం చంద్రబాబు

జాతీయ సాంకేతిక దినోత్సవం సందర్భంగా భారత భవిష్యత్తును సాంకేతికత, ఆవిష్కరణల ద్వారా నిర్మిస్తున్న శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలు, పారిశ్రామికవేత్తలు, యువతకు హృదయపూర్వక శుభాకాంక్షలు. ఇవాళ భారత శాస్త్రీయ విజయాలను స్మరించుకునే రోజు. పోఖ్రాన్ విజయాన్ని గుర్తు చేసుకునే రోజు. పోఖ్రాన్ విజయంతో మన దేశ సామర్థ్యాన్ని, శక్తిని, ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పాం. నాలెడ్జ్, రీసెర్చ్, ఇన్నోవేషన్స్, హ్యూమన్ రిసోర్సెస్ వంటి అంశాలతో స్థిరమైన అభివృద్ధి సాధ్యమనే విషయాన్ని పోఖ్రాన్ విజయం నిత్యం గుర్తు చేస్తూనే ఉంటుంది. ఆ దిశగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అడుగులు వేస్తోంది. భవిష్యత్ సాంకేతిక రంగాల్లో బలమైన ఎకోసిస్టమ్‌ను నిర్మిస్తూ, ఆవిష్కరణలకు అనుకూల వాతావరణాన్ని పెంపొందించేందుకు రాష్ట్రం కట్టుబడి ఉంది.ఈ సందర్భంగా ఎఒ శానితిశ్రీశ్రీబఒబీతిశ్రీట, ఌూఅఊఇ, ఌూఆఅ, అమరావతి క్వాంటమ్ వ్యాలీతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా భారీ స్థాయి డీప్-టెక్ స్కిల్లింగ్ శిక్షణ కార్యక్రమాన్ని చేపడుతున్నామని ప్రకటించడం ఎంతో ఆనందంగా ఉంది. క్వాంటమ్ టెక్నాలజీస్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ వంటి రంగాలను కవర్ చేస్తూ 2026?27 నాటికి 2 లక్షల మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నాం. అలాగే వచ్చే ఐదేళ్లలో 10 లక్షల మందికి శిక్షణ ఇచ్చే లక్ష్యంతో శిక్షణ కార్యక్రమం రూపొందించాం. డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫాంలు, పరిశ్రమలతో అనుసంధానమైన శిక్షణ, అంతర్జాతీయ గుర్తింపు పొందిన సర్టిఫికేషన్ల ద్వారా ఈ ప్రోగ్రామ్ అమలు చేస్తున్నాం.ఈ టెక్నాలజీ ఎకోసిస్టమ్‌ను మరింత బలోపేతం చేసేలా నాగార్జున యూనివర్సిటీలో ఔఇఒఐ ఇన్నోవేషన్ ఁ స్కిల్లింగ్ సెంటర్ కీలక పాత్ర పోషించనుంది. క్వాంటమ్ కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ కమ్యూనికేషన్, సెమికండక్టర్ టెక్నాలజీలపై ఈ కేంద్రం ప్రత్యేక దృష్టి సారించనుంది. ఈ విద్యా సంవత్సరంలోనే కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. దీని ద్వారా ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అత్యాధునిక ప్రయోగశాలలు, పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన శిక్షణ అందుబాటులోకి వస్తుంది. దీంతో వేలాది మంది విద్యార్థులు, పరిశోధకులు, ఆవిష్కర్తలు లబ్ధి పొందనున్నారు.

జాతీయ సాంకేతిక దినోత్సవం సందర్భంగా ఔఖుఇఒ జాతీయ పరీక్షల్లో 4 బంగారు పతకాలు, 14 రజత పతకాలు సాధించిన మన ఆంధ్రప్రదేశ్ విద్యార్థులను అభినందిస్తున్నా. మన రాష్ట్రంలోని ప్రతిభ, కృషి, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక ఎకోసిస్టమ్‌కు ఈ విజయాలే నిదర్శనం. క్వాంటమ్ వ్యాలీ విజన్‌తో భవిష్యత్‌ను అందిపుచ్చుకునేలా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్న క్రమంలో మరింత మంది విద్యార్థులు అడ్వాన్స్‌డ్ లెర్నింగ్ ప్లాట్‌ఫార్మ్‌లు, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక కోర్సులు, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనాలని కోరుకుంటున్నాను.

రూ.1.40 కోట్లతో నిర్మించిన నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించిన హోమ్ మంత్రి అనిత, మంత్రి కొల్లు రవీంద్ర, విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

- మహిళల రక్షణే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం: హోంమంత్రి అనిత - గత సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రం మొత్తం గన్నవరం ఎన్నికల ఫలితం పై ఉత్కంఠ గా ఎదురు చూసింది : హోమ్ మంత్రి అనిత

- యార్లగడ్డ వెంకట్రావును అఖండ మెజారిటీతో గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు : హోమ్ మంత్రి అనిత

- రాష్ట్రవ్యాప్తంగా లక్ష సీసీ కెమెరాల ఏర్పాటు లక్ష్యం - ఇప్పటికే 70 శాతం పనులు పూర్తి : అనిత

- 2018లో శంకుస్థాపన చేసిన పోలీస్ స్టేషన్ భవనాన్ని గత ప్రభుత్వం ఐదేళ్ల పాటు నిర్లక్ష్యం చేసింది:

- హోంమంత్రి విమర్శ- గన్నవరంలో అక్రమ కేసులు, వేధింపులు తగ్గాయి - విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు - శాంతిభద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు :

యార్లగడ్డ గన్నవరం నియోజకవర్గంలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. తొలుత రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావుతో కలిసి ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామంలో రూ.1.20 కోట్ల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం రూ.1.40 కోట్లతో నిర్మించిన నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో హోంమంత్రి అనిత మాట్లాడుతూ, రాష్ట్రం మొత్తం గన్నవరం ఎన్నికల ఫలితంపై ఉత్కంఠగా ఎదురుచూసిన వేళ తెలుగుదేశం పార్టీ గౌరవాన్ని నిలబెట్టేలా ప్రజలు యార్లగడ్డ వెంకట్రావును అఖండ మెజారిటీతో గెలిపించారని ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. 2018లో మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు శంకుస్థాపన చేసిన పోలీస్ స్టేషన్ భవనాన్ని గత ప్రభుత్వం ఐదేళ్ల పాటు పట్టించుకోలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే భవన నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, మహిళల రక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని, రాష్ట్రవ్యాప్తంగా లక్ష కెమెరాల ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకుని ఇప్పటికే 70 శాతం పనులు పూర్తి చేశామని తెలిపారు. పోక్సో కేసుల్లో మూడు నెలల్లోనే శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, మహిళా హోంమంత్రిగా అనిత ఎక్కడ సమస్య వచ్చినా అర్ధరాత్రి అయినా వెళ్లి బాధితులను పరామర్శిస్తున్నారని ప్రశంసించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో పోలీస్ శాఖ సమర్థవంతంగా పనిచేస్తోందని తెలిపారు. మహిళలపై వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అత్యధిక మెజారిటీతో గెలిచిన యార్లగడ్డ వెంకట్రావు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ నిధులు తీసుకువస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో గన్నవరం నియోజకవర్గంలో అక్రమ కేసులు, వేధింపులు అధికంగా ఉండేవని, తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ఒక్క తప్పుడు కేసు కూడా నమోదు కాకుండా చూసుకున్నామని తెలిపారు. గతంలో 4500 కేసులు నమోదైతే ప్రస్తుతం ఆ సంఖ్య వెయ్యిలోపుకు తగ్గిందని వివరించారు. ఆత్కూరు గ్రామానికి వివిధ శాఖల ద్వారా సుమారు రూ.6 కోట్ల నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. గన్నవరం పోలీస్ స్టేషన్ భవనం అధ్వానంగా ఉందని, సీఎస్ఆర్ నిధులతో సుమారు రూ.4 కోట్ల వ్యయంతో నూతన భవనం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. విజయవాడ రూరల్ మండలంలోని తౌమ్మిడి గ్రామాలను ఒకే సర్కిల్ పరిధిలోకి తీసుకురావాలని ఈ సందర్భంగా ఐజీ అశోక్ కుమార్ ను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ విద్యాసాగర్ నాయుడు,పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ శివనాగేశ్వరరావుతో పాటు అధికారులు , కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ సంబంధాలకు అడ్డుగా ఉందని
అత్తను చంపేసిన కోడలు
- సహకారం అందించిన తల్లి

నెల్లూరు కావలి నియోజకవర్గం దగదర్తి మండలం సున్నపు బట్టి గ్రామం లో దారుణ ఘటన చోటుచేసుకుంది, అక్రమ సంబందాలు తో చెడు మార్గంలో నడుస్తున్న కోడలిని మందలించి సరైన్ మార్గం లో నడవాలని చెప్పిందన్న కారణంగా తన అక్రమ సంబంధాలకు అడ్డుగా ఉందని భావించి అత్త మైపాటి మాధవిఏపద్మ ను గొంతు నిలిమి అత్యంత దారుణంగా హతమార్చిన కోడలు పద్మశ్రీ, ఈ హత్యలో కూతురికి సహకారం అందించిన నిందితురాలి తల్లి పుచ్చలపల్లి మాధవి...
దగదర్తి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసుకు సంబంధించిన పూర్తి వివరాలును కావలి ఆూఖ రమణకుమార్ వెల్లడించారు. ఆూఖ మాట్లాడుతూ మైపాటి మాధవి అనే మహిళ తన కుమారుడికి సొంత అన్న కుమార్తె పద్మశ్రీ ని ఇచ్చి ఏడు సంవత్సరాల క్రితం వివాహం జరిపించారు, పద్మశ్రీ భర్త నెల్లూరు లో ఎలక్ట్రీషియన్ గా పనిచేస్తుండగా పద్మశ్రీ తల్లి బండి పై టిఫిన్ షాప్ పెట్టుకుని జీవనం సాగిస్తున్నారని పద్మశ్రీ అదే గ్రామానికి చెందిన వేరొక వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుందని తెలిసి అత్త మాధవి పద్మశ్రీ ని పలు మార్లు పద్ధతి మార్చుకోవాలని చెప్పడం,పెద్దల వద్ద పంచాయితీ పెట్టడం తో అత్త పై కక్ష పెంచుకుని తన అక్రమ సంబంధాలకు అడ్డుగా వున్న అత్తని ఎలాగైనా అడ్డుతొలగించుకోవాలని తన అమ్మ పుచ్చలపల్లి మాధవి తో కలిసి పద్మశ్రీ నిద్రిస్తున్న అత్త మైపాటి మాధవి గొంతునులిమి,దిండుతో ఊపిరి ఆడకుండా చేసి హత్య చేసినట్టు తెల్లవారి మాధవి వంటిపై గాయాలు గుర్తించిన బంధువులు పిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేయగా నిందితులు భయంతో పారిపోయినట్టు పోలీసులు వారిని అరెస్ట్ చేసి కోర్టు లో హాజరు పరిచినట్టు ఆూఖ రమణకుమార్ తెలియచేశారు..

ఈ ఎల్ టి విభాగంలోడాక్టరేట్ పట్టాను
అందుకున్న జి.ఆర్.నికిత

హైద్రాబాద్ మే 12 :జి. ఆర్. నికిత ఇంగ్లీష్ (ఇఒ) విభాగంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (ఖఫ్ల.ఆ.) పట్టాను విజయవంతంగా పూర్తిచేసి, భారతీయ ఇంజినీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్సిటీ వైస్-చాన్స్‌లర్ డా. కె. నాగజ్యోతి చేతుల మీదుగా ప్రతిష్టాత్మక డాక్టరేట్ పట్టాను అందుకున్నారు.ఆమె సమర్పించిన "తెలంగాణ రాష్ట్రంలోని ఎంపిక చేసిన జిల్లాల ప్రభుత్వ మరియు ప్రైవేట్ కళాశాలల్లో టాస్క్-బేస్డ్ అప్రోచ్ ద్వారా రచనా నైపుణ్యాల అభివృద్ధి" అనే పరిశోధనా, అండర్‌గ్రాడ్యుయేట్ విద్యార్థుల రచనా నైపుణ్యాలను మెరుగుపరచడంలో టాస్క్-బేస్డ్ అప్రోచ్ అమలుపై దృష్టి సారించింది.ఈ పరిశోధనలో ఇంగ్లీష్ భాషా బోధనలో రచనా సామర్థ్యాలను అభివృద్ధి చేయడానికి ఉపయోగకరమైన టాస్క్-బేస్డ్ కార్యకలాపాలను విశదీకరించారు. విద్యార్థుల విద్యా మరియు వృత్తిపరమైన అభివృద్ధికి అవసరమైన రచనా నైపుణ్యాలను పెంపొందించడంలో ఈ అధ్యయనం ఎంతో ఉపయుక్తమని పేర్కొన్నారు.ఆధునిక ఇంగ్లీష్ భాషా బోధన విధానాలకు ఈ పరిశోధన అందించిన ప్రాయోగిక ప్రాముఖ్యత మరియు విలువైన సూచనలను విద్యావేత్తలు ప్రశంసించారు.ఈ సందర్భంగా తన ఆనందాన్ని వ్యక్తం చేసిన డా. నికిత, వైస్-చాన్స్‌లర్ డా. కె. నాగజ్యోతి, పరిశోధనా మార్గదర్శకురాలు డా. డి. సునీల, తన భర్త, తల్లిదండ్రులు మరియు సోదరుడికి నిరంతర ప్రోత్సాహం మరియు సహకారం అందించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

కాశినాయన మండలంలో దేవాలయాల
అభివృద్ధికి దేవాదాయ మంత్రి ఆనం హామీ

బద్వేలు బద్వేలు నియోజకవర్గం కాశినాయన మండలంలోని పలు గ్రామాల్లో దేవాలయాల అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని టీడీపీ నేతలు కోరారు. మంగళవారం బద్వేల్‌కు విచ్చేసిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని బద్వేల్ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి తో కలిసి బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో కాశినాయన మండల టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న దేవాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని మంత్రికి విన్నవించారు. దీనిపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సానుకూలంగా స్పందించారు. కాశినాయన మండలంలోని ప్రతి గ్రామంలో దేవాలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాశినాయన మండల టీడీపీ నాయకులు పోలిరెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎర్రచందనం స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష
- రూ.3లక్షల జరిమానా

- తీర్పు వెల్లడించిన ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి

ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 3లక్షలు జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి మంగళవారం తీర్పు నిచ్చారు. ఆంధ్రప్రదేశ్ శేషాచలం రిజర్వు అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక దళం (ఖీూాఅఈ) కఠిన చర్యలు అమలు చేస్తోంది. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అలుగూరి అమర నారాయణ ద్వారా పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా క్రైమ్ నెంబరు 17/2019 కేసులో ఈ ముద్దాయి తిరుపతి జిల్లా కరకంబాడీ ఫారెస్ట్ బీటు, కృష్ణాపురం సెక్షన్ అటవీ పరిధిలో అరెస్టయ్యాడు. ఈ వ్యక్తి తమిళనాడు, తిరువన్నామలై జిల్లా జమునామత్తూరు తాలూకాకు చెందిన ఏ. పెరుమాళ్ గోపాల్ , కాగా ఇతని నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈ స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష తో పాటు రూ. 3లక్షల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు అతనిని నెల్లూరు సెంట్రల్ జైలులో అప్పగించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లోని శేషాచలం రిజర్వు ఫారెస్టులోని అతి విలువైన సహజ సంపద ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేయడం, అడవిలోకి అక్రమంగా ప్రవేశించే నేరస్తులకు ఇది హెచ్చరికగా పరిగణించబడుతుందని టాస్క్ ఫోర్సు ఎస్పీ కులశేఖర్ తెలిపారు. ముద్దాయిలకు శిక్షలు పడేలా సహకరిస్తున్న కోర్టు సిబ్బందిని ఆయన అభినందించారు.

నిలోఫర్ నర్సులను సత్కరించిన మంత్రి పొన్నం

హైదరాబాద్ నిలోఫర్ హాస్పిటల్ లో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా వేడుకలకు మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ , జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, డిఎంహెచ్ వో వెంకట్, నిలోఫర్ సూపరింటెండెంట్ డాక్టర్ విజయ్ కుమార్, ఆర్డీవో రామకృష్ణ, నర్సులు తదితరులు పాల్గొన్నారు. నర్సుల దినోత్సవం సందర్భంగా నిలోఫర్ హాస్పిటల్ నర్సులను సత్కరించారు.

టీడీపీ కార్యాలయం ప్రజా దర్బార్‌లో
పాల్గొన్న మంత్రి బీసీ జనార్ధన రెడ్డి

మంగళగిరి మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రజా దర్బార్ లో రాష్ట్ర రోడ్లు ఁ భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు. వివిధ సమస్యలపై ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు.రాష్ట్ర వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిశీలించి.. ఆయా సమస్యలను పరిష్కరిస్తామని ఈ సందర్భంగా బాధితులకు మంత్రి హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను సావధానంగా విన్న మంత్రి.. న్యాయబద్ధంగా ఉన్న సమస్యలను.. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని ఆదేశించారు,. తిరుపతి జిల్లా వరదయ్యపాలెంలో 3.7 ఎకరాల దళితుల భూమిని ఒక ట్రస్ట్ పేరుతో ఆక్రమించారని బాధితుడు ఫిర్యాదు చేయగా.. సంబంధిత జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ఈ అంశంపై విచారణ చేయాలని ఆదేశించారు. ఆన్లైన్లో లోన్ తీసుకున్నానని.. ఫేక్ కాల్స్ మెసేజెస్ తో వేధిస్తున్నారని ఏలూరు జిల్లా సింగరాయపాలెం చెందిన ఓ మహిళ మంత్రి దృష్టికి తీసుకురాగా ఏలూరు ఎస్పీతో మాట్లాడి బాధిత మహిళకు న్యాయం చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమంలో మంత్రితో పాటు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పీతల సుజాత తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ మాలదారులతో
కిటకిటలాడుతున్న రామాలయం
- భద్రాద్రి రామయ్యను దర్శించుకుని దీక్ష విరమణ చేపడుతున్న హనుమాన్ మాలదారులు

భద్రాచలం దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం భద్రాచలం లో హనుమాన్ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా కొనసాగుతున్నాయి. హనుమాన్ మాలధారులతో రామాలయం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడుతోంది. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి శ్రీరామయ్యను దర్శించుకుంటున్నారు. జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో భద్రాచలం రామాలయం మారుమోగుతోంది.కాషాయ వస్త్రాలు , తులసి మాలలు ధరించిన హనుమాన్ దీక్షాపరులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకుంటున్నారు. ముందుగా పవిత్ర గోదావరిలో స్నానమాచరించిన భక్తులు అనంతరం శ్రీ సీతారామచంద్రస్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. రామాలయంలోని ఆంజనేయస్వామి ఉప ఆలయం వద్ద ప్రత్యేక రద్దీ నెలకొంది. 41 రోజుల పాటు హనుమాన్ దీక్ష ఆచరించిన భక్తులు ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాలలను విరమిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి హనుమాన్ జయంతి సందర్భంగా భద్రాచలం చేరుకున్న దీక్షపరులతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి.

దుర్గమ్మను దర్శించుకున్న ఏపీ హైకోర్టు
న్యాయమూర్తి జస్టిస్ పి. వెంకట జ్యోతిర్మయి ప్రతాప్

విజయవాడ: హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి. వెంకట జ్యోతిర్మయి ప్రతాప్ సోమవారం ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ మర్యాదల ప్రకారం, అమ్మవారి దర్శనానికి విచ్చేసిన జస్టిస్ జ్యోతిర్మయి కి దుర్గగుడి ఈవో వీకే సీనా నాయక్, ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు జస్టిస్ జ్యోతిర్మయి అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆమెకు వేదాశీర్వచనం అందజేశారు.

బద్వేలు ఆర్టీవో కార్యాలయంలో శాంతి సమావేశం

బద్వేలు హనుమాన్ జయంతిని పురస్కరించుకొని నియోజకవర్గ రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ అధ్వర్యంలో వారి కార్యాలయంలో మంగళవారం పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హిందూ, ముస్లిం మత పెద్దలు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో చంద్రమోహన్ మాట్లాడుతూ బద్వేల్ పట్టణం మతసామరస్యానికి నిలయం. ఈ సంప్రదాయాన్ని ఇలాగే ఎల్లప్పుడూ కొనసాగించాల ని కోరారు. ఇటీవల కడపలో జరిగిన సంఘటనల దృష్ట్యా ముందస్తు జాగ్రత్తగా, హనుమాన్ జయంతి సందర్భంగా ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అందరూ సహకరించాలని మత పెద్దలకు సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో బద్వేల్ అర్బన్ సీఐ రామకృష్ణ, బద్వేల్ తాసిల్దార్ పీర్ మున్ని, గోపవరం తాసిల్దార్ జీవన్ చంద్రశేఖర్, పలు మండలాల తహసీల్దార్లు×, సీఐ, ఎస్ఐలు, వివిధ శాఖల అధికారులు, హిందూ-ముస్లిం ప్రముఖులు పాల్గొన్నారు.

బ్రహ్మంగారి మఠం లో పలు చోట్ల వ్యవసాయ
మోటార్ల కేబుల్ వైర్లు దొంగతనం...!

బ్రహ్మంగారిమఠం బ్రహ్మంగారిమఠం మండలంలో సోమిరెడ్డి పల్లె సచివాలయం 2,చౌదరి వారి పల్లె గ్రామంలో నిన్న రాత్రి ఐదు మంది రైతుల కేబుల్ వైర్లు చోరీ..ఒక్కో మోటర్ వద్ద 40 నుండి 50 మీటర్ల కేబుల్ వైరు ను కత్తిరించి తీసుకెళ్తున్న దొంగలు..మీటర్ 200 చొప్పున ధర పలుకుతుంది.. ఒక్కో రైతు మోటార్కు ఏడు నుండి ఎనిమిది వేల రూపాయల కేబుల్ కొనాల్సి వస్తుంది..కేబుల్ వైర్లు కట్ చేసుకుని వెళ్లడంతో మోటర్ ను ఎత్తి అనంతరం దించే ఖర్చులతో సతమతమవుతున్న రైతులు ..పోలీసులు కేబుల్ వైర్ల దొంగలపై నిఘా ఉంచి దొంగతనాలను అరికట్టాలని రైతులు కోరుతున్నారు.

"గాంధీలో మాక్ డ్రిల్" కుత్బుల్లాపూర్ లో ఫైర్

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండి పోతున్నాయి. రోజు రోజుకి ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదై తున్నాయి. మరి ముఖ్యంగా షాక్ సర్క్యూట్ వల్ల భారీగా ఆస్తి నష్టం వాటిల్లుతుందని అగ్ని మాపక అధికారులు వెల్లడిస్తున్నారు. అపార్ట్మెంట్లు, వ్యాపార సముదాయాలు, గోదాములు, పరిశ్రమలు తదితర విషయాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పదే పదే ఫైర్ ఆఫీసర్స్ హెచ్చరిస్తూ "మాక్ డ్రిల్"కూడా నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న కూడా ప్రమాదాలు ఆగడం లేదు. హైదరాబాద్ మహానగరంలో జిల్లా ఫైర్ అధికారులు నిన్న మంగళవారం సికింద్రాబాద్ ఆసుపత్రిలో అగ్ని ప్రమాదం సంభవిస్తే యుద్ధ ప్రాతిపదికన తీసుకోవాల్సిన చర్యలతో పాటు రోగుల, వైద్యుల ప్రాణాలను రక్షించడం, ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ముషీరాబాద్ అగ్నిమాపక అధికారులు సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో మాక్ డ్రిల్ నిర్వహించారు. బహుళ అంతస్తులు, ఆస్పత్రులు ఇండ్లలో వేసవి కాలంలో అగ్నిప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో అగ్నిమాపక అధికారులు ఆస్పత్రులను వైద్యులకు ఇతర సిబ్బందికి అగ్ని ప్రమాదం జరిగితే స్పందించే విధానంపై అవగాహన కల్పించారు.అగ్ని ప్రమాదం సంభవించిన వెంటనే అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. ఆసుపత్రిలో ఉన్న అగ్నిమాపక యంత్రాలను సకాలంలో వాడాల్సిన తీరుపై వారికి శిక్షణ అందించారు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే ఏర్పడే అత్యవసర పరిస్థితిని కళ్లకు కట్టినట్లు మాక్ డ్రిల్ నిర్వహించారు. ఆస్పత్రుల్లో ప్రమాదం జరుగుతున్న సమయంలో లిఫ్టులు తెరిచి ఉంచాలని, ర్యాంప్‌కు అంతరాయం కలుగకుండా చూడాలన్నారు. అత్యవసర డోర్‌లు తెరిచి ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.నెల రోజులపాటు వేసవి ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఫైర్ అధికారులు గాంధీ హెల్త్ సూపరింటెండెంట్,వైద్యులు, సిబ్బందికి సూచించారు.

కుత్బుల్లాపూర్ ప్రాంతంలో అగ్ని ప్రమాదం:

మల్కాజిగిరి పార్లమెంట్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం పరిధిలోని కైలాష్ హిల్స్,ఈవెంటురెన్ అపార్ట్మెంట్ లో జరిగిన అగ్నిప్రమాద ఘటనను మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ నిన్న మంగళవారం ప్రమాద స్థలాన్ని పరిశీలించారు.మొన్న సాయంత్రం జరిగిన ఈ ప్రమాదంలో

ఫ్లాట్ నంబర్ 201 పూర్తిగా దగ్ధమవ్వగా, దానికి ఆనుకొని ఉన్న పైన కిందున్న ఫ్లాట్ కూడా భారీగా దెబ్బతిన్నాయి. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన ఫ్లాట్లను పరిశీలించి, బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు.అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ షాట్ సర్క్యూట్ కారణంగా జరిగిన ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం జరిగింది,ఎటువంటి ప్రాణనష్టం సంభవించకపోవడం అదృష్ట.201 ఫ్లాట్ లోని వస్తువులన్నీ కాలి బూడిదయ్యాయి. జీవితకాలం కష్టపడి సంపాదించిన ఆస్తి కళ్ల ముందే కాళీ బుడిదవ్వడంవారిని కలిచి వెసింది.అగ్నిప్రమాదం కారణంగా అపార్ట్మెంట్ నిర్మాణ సామర్థ్యం దెబ్బతినే అవకాశం ఉందని,దీనిపై 'స్ట్రక్చరల్ అసెస్మెంట్' నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.భవనం ఎంతవరకు సురక్షితం? భవిష్యత్తులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నిపుణుల నివేదిక తప్పని సరిగా అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈరోజే హౌసింగ్ మినిస్టర్ తో జరగనున్న సమావేశంలో ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, స్ట్రక్చరల్ ఇంజనీర్లతో భవనాన్ని తనిఖీ చేయించి,బాధితులను ఆదుకోవాలని కోరుతామని హామీ ఇచ్చారు.అపార్ట్మెంట్ వాసులకు అండగా ఉంటామని,నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం సాధ్యమైనంత సాయం అందేలా చూస్తామని ఈటల రాజేందర్ భరోసా ఇచ్చారు.అలాగే మరో విషయం ఏమిటంటే ఇల్లు చిన్నదా పెద్దదా అనేది సమస్య కాదు ఎవ్వరైనా అగ్ని ప్రమాదాలను నివారించే భద్రత నిబంధనలు పాటించాలి, ప్రాథమికంగా గ్యాస్ సిలిండర్లు, అపార్ట్మెంట్లు అయితే తప్పని సరిగా ఫైర్ సేఫ్టీ ఉండాలన్నారు మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటెల రాజేందర్.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం మున్సిపల్ సెల్ కో కన్వీనర్ గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి,జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి,కేకేపి బిజెపి కాంతారావు,స్టేట్ కౌన్సిల్ సభ్యులు బక్క శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా బక్రీద్ పండుగ జరుపుకోవాలి

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగ జరుపుకోవాలి బక్రీద్ పండుగను ఆనందోత్సాహాలతో పాటు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. మంగళవారం కలెక్టరేట్లోని మీటింగ్ హాల్ లో వివిధ శాఖల సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. సమాజంలో సౌభ్రాతృత్వం, ప్రేమ, పరస్పర గౌరవం పెంపొందించే ఈ పవిత్ర పండుగను అందరూ ఐకమత్యంతో నిర్వహించాలని సూచించారు. బక్రీద్ పండుగ త్యాగానికి, సేవాభావానికి ప్రతీక అని పేర్కొంటూ, పేదలకు సహాయం చేయడం, అవసరమైన వారికి తోడ్పాటు అందించడం అన్నారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ..బక్రీద్ సందర్భంగా మసీదులు, ప్రార్థనా స్థలాలు ప్రజలు ఎక్కువగా గుమికూడే ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతుందని వెల్లడించారు. ప్రజలు కూడా పోలీసు శాఖకు సహకరించి పండుగను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ,ఆర్డీఓ రమాదేవి, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి వెంకట స్వామి, మున్సిపల్ కమిషనర్లు, పశుసంవర్ధక శాఖ అధికారులు, డి ఎస్ పి లు ,సి ఐ లు తదితరులు పాల్గొన్నారు.

మెడిసిటి లో ఘనంగా

అంతర్జాతీయ నర్సుల దినోత్సవ వేడుకలు

మేడ్చల్(ప్రశ్న న్యూస్) మేడ్చల్ జిల్లా ఘనాపూర్ లోని మెడిసిటి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ లో ప్రపంచ వ్యాప్తంగా జరుపబడే అంతర్జాతీయ నర్సెస్ డే ను నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా గత వారం రోజులుగా నర్సులు పలు క్రీఢా, సాంస్కృతిక కార్యక్రమాలు పోటీలలో పాల్గొన్నారు. ఈ వేడుకలకు ముగింపుగా నేడు అంతర్జాతీయ నర్సెస్ డే ను పురస్కరించుకొని పోటీలలో గెలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మెడిసిటీ గ్రూప్ ఆఫ్ సీఈవో ఐనిష్ మర్చంట్ తో పాటూ శ్ ఎంఐఎంఎస్ ప్రిన్సిపాల్ దేవేంద్ర సింగ్ నేగి ఎం ఐ ఎం ఎస్ మెడిసిటీ హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ ; డా. గీత,, మార్కెటింగ్ మేనేజర్ డా. రవికిరణ్, ప్రధాన అతిథులుగా పాల్గొన్నారు.ముందుగా కార్యక్రమంలో డా. గీత మాట్లాడుతూ వైద్య సేవలలో నర్సుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. రోగి హాస్పిటల్ లో చేరినప్పటి నుండి తిరిగి వెళ్లే వరకూ వారు చేసే సేవలు మరువలేని వని కొనియాడారు. అదే సందర్భంలో నర్సులు కూడా రోగుల పట్ల కరుణతో వ్యవహరిస్తూ వారి భాదలను మరిచేలా చూడాలని సూచించారు. వైద్య రంగంలో వైద్యులు అందించే చికిత్స కన్నా 90 శాతం సేవలు నర్సులు అందించేవే ఉంటాయని అంతటి మహోన్నత వృత్తిలో ఉండడం గర్వకారణంగా భావించాలని తదనుగుణంగా వ్యవహరించాలని అన్నారు.మెడిసిటీ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ సీఈవో ఐనిష్ మర్చంట్ మాట్లాడుతూ హాస్పిటల్స్ లో నర్సులు చేసే సేవలు రోగంతో భాదపడుతున్న వారికి ఎంతో స్వాంతన చేకూర్చేలా ఉండాలని సూచించారు. వైద్యులు ఇచ్చే మందుల కన్నా నర్సులు చూపే ప్రేమాభిమానాలు పలు సందర్భాలలో రోగం నయం కావడానికి దోహదపడుతుందని అంటూ చికిత్స తీసుకొన్న పలువురు రోగులు హాస్పిటల్ వారికి తమ కూతురుగానో లేక కొడుకుగానో భావించే సందర్భాలు ఎన్నో తన జీవితంలో చూశానని పేర్కొన్నారు. అనంతరం పలు ఆటల పోటీలలో విజేతలుగా నిలిచిన నర్సింగ్ సిబ్బందికి అతిథులు బహుమతులు ప్రధానం చేశారు. అంతకు ముందుగు హాస్పిటల్ లో పని చేస్తున్న నర్సులు కార్యక్రమానికి హాజరైన వారికి స్వాగతం పలుకుతూ ప్రత్యేక నృత్యం ప్రదర్శించడం అందరినీ ఆకట్టుకొంది. దీంతో పాటూ వారు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమాలలో నర్సింగ్ నర్సింగ్సూపర్నింటెండెంట్ సుజాత తో పాటూ పలువురు నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

జనసేనలో ఇంచార్జీల లొల్లి...

గుంటూరు, జనసేన పార్టీకి కొత్త తలనొప్పి ప్రారంభం అయింది. రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా 11 మందిని ఇన్చార్జులుగా నియమించారు పవన్ కళ్యాణ్. రాయలసీమతో పాటు ప్రకాశం,నెల్లూరు బాధ్యతలను బాలినేని శ్రీనివాస్ రెడ్డి తో పాటు మరో ఇద్దరు నేతలకు అప్పగించారు. క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు వంటి వాటిపై పార్టీ క్యాడర్ అభిప్రాయాలు సేకరించాల్సిన పని ఈ కమిటీకి ఉంది. అందులో భాగంగా రాయలసీమ రీజియన్కు సంబంధించి సమావేశం నిర్వహించగా రచ్చకు దారితీసింది. పార్టీలో కీలక నాయకులుగా ఉన్న వారిని వ్యతిరేకిస్తూ.. కొందరు నాయకులు బహిరంగ విమర్శలు చేశారు. సమావేశం నిర్వహణను కూడా బహిష్కరించారు. దీంతో ఇప్పటివరకు జనసేన లో ఉన్న అంతర్గత విభేదాలు బయటపడ్డాయి.పార్టీలో ప్రారంభం నుంచి ఉన్న నేతలకంటే పక్క పార్టీల నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యం లభిస్తుందన్న టాక్ జనసేనలో ఉండి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన వారితోనే ఇటువంటివి జరుగుతున్నాయని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. అటువంటి వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. వాస్తవంగా చెప్పాలంటే మాజీ మంత్రి బాలినేని వ్యతిరేకిస్తూ గళం విప్పారు ఎక్కువ మంది నేతలు. బాలినేని రాకను జనసేన లోని ప్రధాన వర్గం వ్యతిరేకిస్తూ వస్తోంది. ఈ క్రమంలో బాలినేని నియామకం, అదే నేత సమావేశం నిర్వహించడాన్ని ఆయన వ్యతిరేకులు తట్టుకోలేకపోయారు.ఇంకోవైపు ఇదే కమిటీ లో ఉన్న తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఎమ్మెల్సీ హరిప్రసాద్ మధ్య కూడా విభేదాలు ఉన్నాయి. ఇదే సమావేశంలో ఒకరికొకరు తీవ్రస్థాయిలో విమర్శలు చేసుకున్నారు. ఈ పరిణామాలతో బాలినేని సహా అందరూ విస్తు పోయారు. అయితే ప్రధానంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి జనసేన లో చేరిన నేతలతోనే ఈ పరిస్థితి అని అర్థమవుతోంది. ఎందుకంటే బాలినేని సైతం వైసీపీ నుంచి వచ్చి జనసేనలో చేరారు. ఎన్నికల ముందు ఆరని శ్రీనివాసులు సైతం వైసీపీ నుంచి జనసేన లోకి వచ్చారు. అయితే పార్టీ ఆవిర్భావం నుంచి వచ్చిన నేతలకు ఎటువంటి ప్రాధాన్యం లేదు. దీంతో పార్టీలో విభేదాలు పతాక స్థాయికి చేరుకుంటున్నాయి. ఇలా అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన నెగ్గుకు రావడం మాత్రం కష్టం.

అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన గజ్వేల్ జిల్లా ఆసుపత్రి

గజ్వేల్ (ప్రశ్న న్యూస్) సిద్దిపేట జిల్లా గజ్వేల్ కేంద్ర జిల్లా ఆసుపత్రిలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం (వరల్డ్ నర్సెస్ డే) సందర్భంగా నర్సులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కేంద్ర ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ హాజరై నర్సింగ్ సిబ్బందిని అభినందించారు.ఈ సందర్భంగా డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ నర్సుల సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. అమ్మగా, అక్కగా, చెల్లిగా రేయింబవళ్లు రోగుల ప్రాణాలను కాపాడేందుకు నిస్వార్థంగా, ఆత్మస్థైర్యంతో అంకితభావంతో వైద్య సేవలు అందించడం చిరస్మరణీయమన్నారు. వైద్య రంగంలో నర్సుల పాత్ర ఎంతో కీలకమని ఆమె కొనియాడారు.కార్యక్రమంలో ఆర్ఎంఓలు డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ప్రణీత, హెడ్ నర్స్ ఉమా, రోజులిన్, నర్సింగ్ ఆఫీసర్లు షబానా, సప్న, షాహిని, నజీర్, కవిత, ఉజ్మా, రేఖ, ఎక్స్‌రే టెక్నీషియన్ అయేషా, మమత, హెడ్ నర్స్ రమేష్, రచన, జీవన, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మి, హెడ్ నర్సులు ఉమామహేశ్వరి, వకుళాదేవి, నిర్మల, పుష్ప, ఈసీజీ టెక్నీషియన్ రాజు, ఆరోగ్యశ్రీ సురేందర్, సంతోష్, పారామెడికల్ మరియు శానిటరీ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గజ్వేల్ లో ఘనంగా డిసిసి అధ్యక్షురాలు

ఆంక్షరెడ్డి జన్మదిన వేడుకలు

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దవాఖానాలో పండ్లు బ్రెడ్ పంపిణీ

గజ్వేల్ (ప్రశ్న న్యూస్) డిసిసి అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి పుట్టినరోజు సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ హాస్పిటల్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు,ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ మైనార్టీ నాయకులు సమీర్, మాట్లాడుతూ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాడే యువ నాయకురాలు డిసిసి అధ్యక్షురాలు అంక్షరెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారి నాయకత్వంలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని, రాబోయే రోజుల్లో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుఖేందర్ రెడ్డి, బెజుగామ సర్పంచ్ నకీర్త గోపాల్, నాయకులు, వూడెం శ్రీనివాస్ రెడ్డి, కొండల్ రెడ్డి, గుండు లక్ష్మణ్, యాదగిరి, షరీఫ్, అజార్, సత్యనారాయణ, సురేష్, శ్రావణ్, రామరాజు, స్వామి, తదితరులు పాల్గొన్నారు

బాలుడిపై కుక్కల దాడి..తీవ్ర గాయాలు

హైదరాబాద్ -మీర్ పేట్ టీచర్స్ కాలనీలో దారుణం చోటు చేసుకుంది. వీధి బయట ఆడుకుంటున్న బాలుడిపై ఒక్కసారిగా 10 కుక్కలు దాడి చేశాయి. ఈ దాడిలో చిన్నారికి తీవ్ర గాయాలు అయ్యాయి పరిస్థితి విషమంగా ఉంది. సమ్మర్ హాలిడేస్ కోసం సిద్దిపేట నుండి తన పిన్ని ఇంటికి వచ్చిన అద్విక్ అనే చిన్నారిపై సుమారు 10 కుక్కలు ఒక్కసారిగా దాడి చేశాయి.రాత్రి 7:30 నుండి 8:00 గంటల మధ్య ఇంటి సెల్లార్ ప్రాంతంలో చిన్నారి అద్విక్ ఇంటి సెల్లార్లో ఆడుకుంటున్న సమయంలో ఈ దారుణం జరిగింది.గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే బాబును చికిత్స నిమిత్తం కామినేని ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రిలో బాబుకు అవసరమైన మందులు అందుబాటులో లేకపోవడంతో, అత్యవసరంగా నారాయణగూడ నుండి మందులను తెప్పించారు. ప్రస్తుతం బాబు ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు ఇంకా స్పష్టత ఇవ్వలేదు.వేసవి సెలవుల్లో సరదాగా గడుపుదామని వచ్చిన చిన్నారి ఇలా కుక్కల దాడికి గురవ్వడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది.

యోగా జీవన విధానం కావాలి

- ప్రిన్సిపాల్ డాక్టర్ నిఖత్ అంజుం

గజ్వేల్ (ప్రశ్న న్యూస్) గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి)లో 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి పాలన కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో ఈరోజు యోగా ఆసనాల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిఖత్ అంజుం మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవన విధానంలో యోగా ఒక భాగంగా మారాలని సూచించారు. యోగా సాధన వల్ల ఆరోగ్య పరిస్థితి మెరుగుపడటంతో పాటు మానసిక దృఢత్వం పెరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్. గణపతి రావు నిపుణుడిగా పాల్గొని వివిధ యోగాసనాలు, వాటి ప్రయోజనాలపై విద్యార్థులకు శిక్షణ అందించారు.అదేవిధంగా జిల్లా స్థాయిలో ఆన్‌లైన్ వేదికగా పీజీ ఎంట్రన్స్ కోచింగ్‌కు సంబంధించిన సమావేశం కూడా నిర్వహించారు. ఈ సమావేశంలో నిపుణులు పరీక్షలకు సన్నద్ధం కావడానికి పాటించాల్సిన మెలకువలు, అధ్యయన పద్ధతులపై విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి. వెంకటేష్, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎం. భవాని, అకాడమిక్ కోఆర్డినేటర్ జి. విజయ భాస్కర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు, ఎన్‌సీసీ కేర్‌టేకర్ ఆర్. మహేందర్ రెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న సర్పంచ్ కనుకయ్యకు ఘన సన్మానం

- ప్రజా సమస్యల పరిష్కారంలో కనుకయ్య చొరవ అభినందనీయం
- గంగపుత్ర సంక్షేమ సంఘం అధ్యక్షులు : నారాల ఆంజనేయులు

బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని విలాసాగర్ గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్యను మంగళవారం గంగపుత్ర (బెస్త) సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధికి ఆయన అందిస్తున్న సేవలను ప్రశంసిస్తూ సంఘ సభ్యులు శాలువా కప్పి ఆత్మీయంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు నారాల ఆంజనేయులు మాట్లాడుతూ.. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారంలో సర్పంచ్ కనకయ్య ముందుండి పనిచేస్తున్నారని తెలిపారు. గ్రామ ప్రగతికి ఆయన తీసుకుంటున్న చర్యలు ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సాన మునిరాజు, సాన పరశురాము, సాన ప్రవీణ్ కుమార్, గౌతమ్ కుమార్, సుధాకర్, శ్రావణ్, గడప ప్రవీణ్, సాన కనకరాజు, సాన సురేందర్, సాన చిన్న పరశురాము తదితరులు పాల్గొన్నారు. అనంతరం సర్పంచ్ ఏనుగుల కనకయ్య గంగపుత్ర సంక్షేమ సంఘ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బండి భగీరథ ఘటనపై నైతిక బాధ్యత వహిస్తూ బండి సంజయ్ రాజీనామా చేయాలి

- బండి సాయి భగీరథను వెంటనే అరెస్ట్ చేయాలి
- మైనర్ బాలిక ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలి
- బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు : కత్తెరపాక కొండయ్య

బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథపై చర్యలు తీసుకోవాలని,తన కుమారుడు భగీరథ ఘటనపై నైతిక బాధ్యత వహిస్తూ బండి సంజయ్ కుమార్ పార్లమెంట్ సభ్యుడు గా, కేంద్రమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కొండయ్య నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా ఆయన నాయకులతో కలిసి మాట్లాడుతూ, మైనర్ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఘటనపై బండి సాయి భగీరథపై పోక్సో చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కేసును హనీ ట్రాప్‌గా మలిచి అసలు విషయాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి వ్యవహరిస్తున్నాయనే విమర్శలకు ఈ ఘటన బలం చేకూరుస్తోందని అన్నారు.
ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి బండి సంజయ్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బండి సాయి భగీరథను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించాలని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో గంటి శంకర్, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, కొంకటి శేఖర్, బత్తిని కమల్ గౌడ్, బోయిని రాజు, పూర్ణచంద్, నల్ల సతీష్, అలువల రాజయ్య, జగన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ రూరల్ ఠాణాను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా

- ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి
- రౌడీ, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా - జిల్లా ఎస్పీ : మహేష్ బి గితే

వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు, రికార్డులను సమగ్రంగా పరిశీలించిన ఎస్పీ, బాధితులు ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. పెండింగ్ కేసులను వేగవంతంగా పూర్తి చేసి, నిందితులకు చట్టపరమైన శిక్ష పడేలా దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు.స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.రానున్న బక్రీద్ పండుగ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలని, తరచూ వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ పశువుల అక్రమ రవాణాను అరికట్టాలని ఆదేశించారు.విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా గ్రామాలను సందర్శిస్తూ ప్రజలకు సైబర్ నేరాలు, రోడ్డు భద్రత, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై ప్రజలు, వ్యాపారులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ సీసీ కెమెరాల ఏర్పాటు పెంచాలని తెలిపారు.గంజాయి, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. ఈ తనిఖీలో డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ చల్లా వెంకట్రాజం,సిబ్బంది పాల్గొన్నారు.

జీవితంలో మర్చిపోలేని జ్ఞాపకం:భానుక నర్మదా

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) మనిషి జీవితంలో ఏదైనా అద్భుతం జరిగితే తనంత అదృష్టవంతులు ఈ లోకంలో ఎవరు ఉండరని అనుకుంటారు.ప్రతి వ్యక్తి జీవితంలో ఇది సహజమే కానీ ఓ సాదారణ మహిళా, ఆమె ఒక గృహిణి.ఇరవై ఏళ్ల క్రితం ఇల్లు,కుటుంబం తప్ప మరేమీ తెలియని అచ్చు గుద్దిల ఆరణాల తెలుగు ఇంటి ఆడపడుచు ఆ తల్లి. కానీ ఇంటికే పరిమితం కాకుండా గత పదిహేను ఏళ్ల క్రితం సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు రాజకీయాల్లో రంగ ప్రవేశం చేశారు.అప్పటి నుంచి వెనుదిరిగక కుండా రెండు సార్లు బోర్డు ఎన్నికల్లో పోటీ చేసి బోర్డు సభ్యులు, ఉపాధ్యక్షురాలుగా సేవలందించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న ఎనిమిది వార్డుల్లో సుపరిచితురాలిగా పేరు గాంచారు. ప్రస్తుతం మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయి.బోర్డ నామినెటేడ్ సభ్యులుగా కొనసాగుతున్న భానుక నర్మదా.ఈ నెల 10న పేరేడ్ గ్రౌండ్లో జరిగిన బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ.ప్రొటకాల్ ప్రకారం ప్రధాన మంత్రిని స్వాగతం పలికే వారిలో బోర్డు సివిల్ మెంబర్ భానుక నర్మదా ఉండడం విశేషం.సాక్షత్తూ దేశ ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ ని బేగం పేట విమానాశ్రయంలో వెల్ కమ్ పలుకుతూ ధన్యవాదాలు తెలిపారు.భానుక నర్మదా ని ఆన్ లైన్లో వివరణ కోరగా తన జీవితంలో రెండు గొప్ప విషయాలను తెలిపారు మొదటిది ముగ్గురు భారత రాష్ట్రపతులను కలవడం,దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని స్వాగతం పలకడం,ఈ రెండు విషయాలు ఆమె జీవితంలో చిరస్మరణీయంగా మిగిలిపోయే గుర్తులన్నారు.

ఈఎస్ఐ ఆస్పత్రిలో ఘనంగా అంతర్జాతీయ నర్సింగ్ దినోత్సవ వేడుకలు

ఉప్పల్ (ప్రశ్నాన్యూస్) వైద్యరంగంలో అత్యంత కీలకమైన నర్సింగ్ వృత్తికి గౌరవాన్ని, హుందాతనాన్ని తీసుకొచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ పుట్టినరోజును పురస్కరించుకొని మే 12 న జరుపుకుంటున్న అంతర్జాతీయ నర్సుల దినోత్సవ సందర్భంగా నాచారంలోని ఈఎస్ఐ ఆసుపత్రిలో మంగళవారం నాడు తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ (ఎచ్ -1725) అంతర్జాతీయ నర్సుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్ బాబు జ్యోతి ప్రజ్వలన చేసి ఫ్లోరెన్స్ నైటాంగిల్ చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరం మాట్లాడుతు ఆధునిక వైద్య రంగంలో నర్సింగ్ సిబ్బంది పాత్రను కొనియాడారు. ఈ సందర్భంగా చీఫ్ నర్సింగ్ సూపరింటెండెంట్ ప్రీతిని ఘనంగా సన్మానించి, నర్సింగ్ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఏంఓ-1 డాక్టర్ వీణారాణి, ఆర్ఏంఓ-2 డాక్టర్ శ్వేత, టిజిడిఏ. ప్రధాన కార్యదర్శి డాక్టర్ సతీష్, ఎల్ఎస్ టి. మొహతాడ, టిఎన్జీఓ అధ్యక్షులు వాసు, చీఫ్ నర్సింగ్ ఆఫీసర్ గ్రేడ్-1. ప్రీతి, టీఎన్ జీఓ, ఐఎంఏస్ ఫోరం ప్రధాన కార్యదర్శి వెంకటేష్, గాంధీ ఆసుపత్రి అధ్యక్షురాలు. దేవనమ్మ, ఇఎస్ఐ నాచారం శాఖ అధ్యక్షురాలు జి. విక్టోరియా, కార్యదర్శి వి.వేణుకుమార్, అరుణ, భాగ్య, చంద్రకళ, అంజని, రఘు, సంతోష్, కుమార్, శ్రీలత, వినీల, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

బ్రిడ్జీల అభివృద్ధిపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదు

- అధికారంలో ఉన్నపుడు చేయని అభివృద్ధి పై ఇప్పుడు పోరాటాలా?
- ఎమ్మెల్యే సత్యం చిత్తశుద్ధితో అభివృద్ధి పనులు వేగవంతం
- అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ దుష్ప్రచారం
- ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను బీఆర్ఎస్ మానుకోవాలి
- మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు : అక్కెనపల్లి ఉపేందర్

బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలంలో బ్రిడ్జిల అభివృద్ధిపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదని మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అక్కెనపల్లి ఉపేందర్ విమర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో కొదురుపాక రోడ్డులోని బ్రిడ్జి,బూరుగుపల్లి రోడ్డులోని బ్రిడ్జి,స్తంభంపల్లి గంజివాగు బ్రిడ్జీల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. వర్షాకాలంలో చిన్నపాటి వర్షాలకే వాగులు పొంగిపొర్లి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నప్పటికీ అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం హై లెవెల్ వంతెనల నిర్మాణంపై దృష్టి సారించలేదని ఆరోపించారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం ప్రత్యేక చొరవతో నియోజకవర్గంలోని ఎన్నో ఏళ్ల సమస్యలకు పరిష్కారం లభిస్తోందన్నారు. కొండపోచమ్మ ఆలయం వద్ద రూ.50 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం, మోడల్ స్కూల్‌కు సీసీ రహదారి వంటి అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు. స్తంభంపల్లి హై లెవెల్ వంతెన నిర్మాణ పనులు కొనసాగుతుండగా, అవి ఆగిపోయాయని బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి చేయని బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు రాజకీయ లబ్ధి కోసం దొంగ పోరాటాలు చేస్తున్నారని,ఇప్పటికైనా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని అక్కెనపల్లి ఉపేందర్ హెచ్చరించారు.

వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్

మెదక్ ప్రతినిధి(ప్రశ్న న్యూస్) కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ సందర్శించారు, రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి, ధాన్యం కొనుగోల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారుపోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గడ్డమీది శ్రీనివాస్ ముదిరాజ్ పుట్టినరోజు సందర్భంగా కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు నిన్న పోతంశెట్టిపల్లి లో బోల లావణ్య మూడు తులాల బంగారం పుస్తెల తడుని గుర్తు తెలియని దొంగలు ఎత్తుకు పోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తొందరగా దొంగలను పట్టుకోవాలని పోలీస్ అధికారులతో మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలోబ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పుల్లబోయిన దుర్గేష్ ముదిరాజ్, గడ్డమీది నర్సింలు, పోచయ్య, రాములు, రమేష్, ఏగొండ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెద్ద శంకరంపేట రేగోడ్ ప్రాంతాలలో జొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలి

మెదక్ ప్రతినిది ,(ప్రశ్న న్యూస్) జిల్లా అదనపు కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కె నర్సమ్మ, కార్యదర్శి వర్గ సభ్యులు ఏ. మల్లేశం మాట్లాడుతూ మెదక్ జిల్లాలో పెద్ద శంకరంపేట రేగోడ్ అల్లాదుర్గం టేక్మాల్ ప్రాంతాలలో జొన్న పంట అధికంగా ఉన్నదన్నారు. ఇప్పటికే నూర్పిడి పూర్తి అయింది. జొన్న కొనుగోలుకు మార్కెట్ సౌకర్యం లేదన్నారు

మధ్య దళారులు తక్కువ ధరలకు కొనుగోలు చేయడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. జొన్న పంట తక్కువ నీటి వినియోగ రసాయన ఎరువుల తక్కువ, వాడకం తక్కువ పెట్టుబడికి ప్రత్యామ్నాయ పంటగా ఉందన్నారు.జొన్న పంటను పండిం చే రైతులను ప్రభుత్వం ప్రోత్సహించాల్సిన అవసరం ఉన్నదనీ అన్నారు.గత సంవత్సరం రేగోడ్ ఫ్రూజూ ద్వారా రేగోడ్లో కొనుగోలు కేంద్రం నడిచింది. ఈ సంవత్సరం కూడా కొనుగోలు నడపడానికి రేగోడ్ ఫ్రూజూ ద్వారా అనుమతులు కోరుతూ జిల్లా అధికారులకు లేఖ రాసినప్పటికీ ఇంకా అనుమతులివ్వక పోవడం తో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సంవత్సరం కూడా జొన్న కొనుగోలు కేంద్రం తక్షణమే ప్రారంబించి రైతులను ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) మెదక్ జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిందనీ వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటి సభ్యులు సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

ధాన్యం సేకరణ వేగవంతంగా చేయాలి

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) ధాన్యం సేకరణ ప్రక్రియ మరింత వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవోలు, సివిల్ సప్లై, వ్యవసాయ, మార్కెటింగ్, ట్రాన్స్పోర్ట్ , పోలీస్ , గ్రామీణాభివృద్ధి, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులు,ఇతర శాఖల అధికారులతో గూగుల్ మీట్ సమావేశం నిర్వహించారు.మండలాల వారీగా ధాన్యం సేకరణ ప్రక్రియ ఎలా కొనసాగుతుందో అడిగి తెలుసుకున్నారు. రైస్ మిల్లులలో ఎంతమంది హమాలిలు ఉన్నారని , ఎన్ని లారీలు ఉన్నాయని తాసిల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ మరింత వేగంగా జరగాలని, అన్లోడింగ్ ప్రక్రియలో హమాలీల సంఖ్య పెంచుకోవాలని, లారీల సంఖ్యను పెంచాలని, లారీలు అందుబాటులో లేకుంటే డీసీఎంలు, ట్రాక్టర్లను కూడా అనుమతించాలని , అధికారులందరూ క్షేత్రస్థాయిలో ఉండాలని,అకాల వర్షాలతో ధాన్యాన్ని కాపాడడానికి టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచుకోవాలనీ అధికారులను ఆదేశించారు. మిల్లర్లు అన్లోడింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి లారీలను అందుబాటులో ఉంచలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ అంబాదాస్ రాజేశ్వర్,ఆర్డీఓ రమాదేవి జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, సివిల్ సప్లై అధికారి నిత్యానంద, ట్రాన్స్ పోర్ట్ అధికారి వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

కథలోని కీలక ఎలిమెంట్స్‌తో ట్రైలర్

అగ్ర హీరో రామ్‌చరణ్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ రూరల్ యాక్షన్ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది'పై అభిమానుల్లోనూ, ఆడియన్స్‌లోనూ అంచనాలు అంతాఇంతా లేవు. ప్రమోషన్స్‌తో ఇప్పటికే స్ట్రాంగ్ ఇంపాక్ట్ క్రియేట్ చేసిందీ సినిమా. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్న ఈ పానిండియా యాక్షన్ ఎంటర్‌టైనర్ జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నది. ఓవర్సీస్‌లో జూన్ 3న ప్రీమియర్లు జరుగనున్నాయని మేకర్స్ తెలిపారు. విడుదల తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో అభిమానుల కోసం ఈ నెల 18న థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఇప్పటివరకూ రామ్‌చరణ్ పాత్రలోని రెండు కోణాలను చూపించిన టీమ్.. రానున్న ట్రైలర్‌లో కథలోని ఆసక్తికరమైన ఎలిమెంట్స్‌ని సూచాయగా పరిచయం చేయనున్నట్టు, అలాగే ప్రధాన పాత్రలను కూడా రివీల్ చేయనున్నట్టు ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో 1960ల నాటి గ్రామీణ యువకుడి లుక్‌లో రామ్‌చరణ్ కనిపించారు. ఆ కాలాన్ని ఎంత సహజంగా, క్రియేటివ్‌గా రీక్రియేట్ చేశారో ఈ పోస్టర్ చూస్తే తెలుస్తున్నది. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో శివరాజ్‌కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారు. జగపతిబాబు, దివ్యేందుశర్మ, బోమన్ ఇరానీ ప్రధాన పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: ఆర్.రత్నవేలు, సంగీతం: ఏఆర్ రెహమాన్, ఎడిటింగ్: నవీన్ నూలి, సహనిర్మాత: ఇషాన్ సక్సేనా, సమర్పణ: మైత్రీమూవీమేకర్స్, సుకుమార్ రైటింగ్స్, నిర్మాణం: వృద్ధి సినిమాస్.

అలా అంటే నేను ఒప్పుకోను!

తెలుగమ్మాయి శ్రీలీలకు తమిళంలోనూ మంచి క్రేజే ఉంది. రీసెంట్‌గా 'పరాశక్తి' సినిమాతో తమిళ ప్రేక్షకుల్ని పలకరించింది శ్రీలీల. ఆ సినిమా ఫలితం ఎలా ఉన్నా.. ఈ తెలుగందానికి మాత్రం మంచి గుర్తింపే దక్కింది. రీసెంట్‌గా ఓ తమిళ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ 'నేను డాక్టర్‌ని. అనుకోకుండా యాక్టర్‌ని కూడా అయ్యాను. ఈ రెండూ నాకు గర్వకారణాలే. ఈ క్రెడిట్ మా అమ్మవల్లే నాకు దక్కింది. జీవితంలో జయాపజయాలు సహజం. అపజయం ఎదురైనప్పుడు ఓ గంట ఏడుస్తాను. తర్వాత 'నెక్స్ట్' అంటూ రెడీ అయిపోతా. ప్రస్తుతం తెలుగు, తమిళంతో పాటు ఇప్పుడు హిందీలోనూ నటిస్తున్నా. అక్కడ నన్ను కొందరు లేడీ సూపర్‌స్టార్ అంటున్నారు. దానికి నేను ఒప్పుకోను. లేడీ సూపర్‌స్టార్ అంటే మా అక్క నయనతార మాత్రమే. నయన్ మాదిరిగా నేనూ తమిళం అబ్బాయినే పెళ్లాడతానేమో!' అంటూ చెప్పుకొచ్చింది శ్రీలీల. ఇంకా చెబుతూ 'విమానప్రయాణం చేసేటప్పుడు ల్యాండింగ్ అంటే నాకెంతో భయం. ల్యాండయ్యాక పైలెట్, ఇతర యూనిట్ మొత్తానికి షేక్‌హ్యాండిచ్చి ధన్యవాదాలు చెప్పాలని అమ్మ చెబుతుండేది. దాన్ని తూచ తప్పక పాటిస్తుంటా' అంటూ గుర్తు చేసుకున్నది శ్రీలీల. ప్రస్తుతం ఆమె ధనుష్‌కు జోడీగా ఓ సినిమాలో నటిస్తున్నది.

కొత్త సినిమా మొదలు

నారా రోహిత్ నూతన చిత్ర ప్రారంభోత్సవం హైదరాబాద్‌లో సోమవారం ఘనంగా జరిగింది. నయన్‌సారిక కథానాయిక. ఫీల్‌గుడ్ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న ఈ సినిమాకు చినిమిల్లి మణికుమార్ దర్శకుడు. భరత్‌చౌదరి చెరుకూరి నిర్మాత. ముహూర్తపు సన్నివేశానికి అగ్ర దర్శకుడు కొరటాల శివ క్లాప్ కొట్టగా, సీనియర్ నిర్మాత చదలవాడ శ్రీనివాసరావు కెమెరా స్విచాన్ చేశారు. హీరో నారా రోహిత్ మాట్లాడుతూ 'పూర్తిస్థాయి వినోదాత్మక కథాంశంతో ఈ సినిమా రూపొందుతున్నది.చక్కని టీమ్ కుదిరింది' అని అన్నారు. రోహిత్ గర్వపడే సినిమా అవుతుందని నిర్మాత భరత్‌చౌదరి చెప్పారు. నారా రోహిత్ 'సోలో' సినిమాను రికలక్ట్ చేసుకునేలా సినిమా ఉంటుందని దర్శకుడు చినిమిల్లి మణికుమార్ నమ్మకంగా చెప్పారు. నరేశ్ వీకే, రోహిణి, సంపత్, అజయ్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సమర్పణ: శ్రీలత చెరుకూరి.

బ్లాక్ బస్టర్ హిట్

'ధురంధర్-2'

– ఓటీటీలోకి వచ్చేస్తోంది

సినిమా ప్రియులకు, ముఖ్యంగా ఇంట్లోనే కూర్చుని సినిమాలు చూసే ఓటీటీ ఆడియన్స్‌కు ఈ వారం పండగలాంటిది. నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ వీడియో, జియోహాట్‌స్టార్ వంటి ప్రముఖ ప్లాట్‌ఫామ్‌లలో ఏకంగా 15కు పైగా కొత్త సినిమాలు, వెబ్ సిరీస్‌లు సందడి చేయనున్నాయి. వీటన్నింటిలో ప్రధాన ఆకర్షణగా రణవీర్ సింగ్ నటించిన యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్: ది రివెంజ్' (ధురంధర్ 2) నిలుస్తోంది. 2025లో వచ్చిన సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న ఈ చిత్రంలో రణవీర్ సింగ్ మరోసారి జస్కిరత్ సింగ్ రంగి పాత్రలో కనిపించనున్నారు. పాకిస్థాన్‌లోని కరాచీలో హమ్జా అలీ మజారీగా అతను ఎలా ఎదిగాడనే కథాంశంతో ఈ సినిమా సాగుతుంది. భారీ తారాగణంతో తెరకెక్కిన ఈ చిత్రంలో అర్జున్ రాంపాల్, సంజయ్ దత్, ఆర్. మాధవన్ కీలక పాత్రలు పోషించారు. 'ధురంధర్ 2' మే 15 నుంచి జియోహాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఇక నెట్‌ఫ్లిక్స్‌లో సైఫ్ అలీ ఖాన్ ప్రధాన పాత్రలో నటించిన 'కర్తవ్య' మే 15న విడుదల కానుంది. ఓ జర్నలిస్ట్ హత్య తర్వాత కుటుంబం, విధి నిర్వహణ మధ్య నలిగిపోయే ఎస్‌హెచ్ఓ పాత్రలో సైఫ్ నటన ఆకట్టుకోనుంది. అలాగే, యూపీ సూపర్ కాప్ అవినాష్ మిశ్రా నిజ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన 'ఇన్‌స్పెక్టర్ అవినాష్' రెండో సీజన్ కూడా అదే రోజు నెట్‌ఫ్లిక్స్‌లో రానుంది. ఇందులో రణదీప్ హుడా మరోసారి పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్నారు. ఇవే కాకుండా, రైన్ గోస్లింగ్ నటించిన సైన్స్ ఫిక్షన్ చిత్రం 'ప్రాజెక్ట్ హైల్ మేరీ' అమెజాన్ ప్రైమ్‌లో, ప్రముఖ కమెడియన్ జీవితంపై తీసిన డాక్యుమెంటరీ 'మార్టీ: లైఫ్ ఈజ్ షార్ట్' నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులోకి వచ్చాయి. వీటితో పాటు 'కాలిదాస్ 2', 'తిమ్మరాజుపల్లి టీవీ', 'డెవిల్ మే క్రై: సీజన్ 2' వంటి మరికొన్ని చిత్రాలు, సిరీస్‌లు కూడా ఈ వారం ప్రేక్షకులను అలరించనున్నాయి. మొత్తం మీద ఈ వారం యాక్షన్, థ్రిల్లర్, కామెడీ, సై-ఫై వంటి విభిన్న జానర్లతో ఓటీటీ ప్రియులకు ఫుల్ మీల్స్ ఖాయం.

ముగిసిన సమ్మర్ హాలీడేస్..

నేటి నుండి 'వారణాసి' కొత్త షెడ్యూల్ ప్రారంభం



ప్రపంచ సినీ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి' ఇప్పుడు మరో కీలక దశలోకి అడుగుపెట్టింది. స్టార్ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా తెరకెక్కుతున్న ఈ భారీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన కొత్త షెడ్యూల్ నేటి నుంచి ప్రారంభమవుతోంది. కొద్దిరోజుల విరామం తర్వాత మళ్లీ షూటింగ్ మొదలవుతుండటంతో అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా రూపొందించిన భారీ సెట్లలో ఈ తాజా షెడ్యూల్ చిత్రీకరణ జరగనుంది. ఇందులో మహేష్ బాబు, ప్రియాంక చోప్రా సహా ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలను తెరకెక్కించేందుకు చిత్ర బృందం సిద్ధమైంది. ఈ షెడ్యూల్ పూర్తయ్యాక సినిమా యూనిట్ విదేశీ లొకేషన్లకు వెళ్లనున్నట్లు సమాచారం. ముఖ్యంగా కెన్యా, యూరప్‌తో పాటు మరికొన్ని అరుదైన ప్రదేశాల్లో చిత్రీకరణ ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ సినిమాను కేవలం ఇండియన్ మూవీగా కాకుండా అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టాలని రాజమౌళి ప్రత్యేకంగా ప్లాన్ చేస్తున్నారు.

ఇటీవల మెక్సికోలో జరిగిన ఓ ఇంటర్నేషనల్ ఈవెంట్‌లో 'వారణాసి'ని పరిచయం చేసిన చిత్రబృందం.. త్వరలో ఫ్రాన్స్‌లో కూడా భారీ ప్రమోషన్స్ నిర్వహించేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. గ్లోబల్ యాక్షన్ అడ్వెంచర్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రం విజువల్స్ పరంగా హాలీవుడ్ సినిమాలకు ఏమాత్రం తీసిపోకుండా ఉండబోతుందనే టాక్ ఇప్పటికే ఇండస్ట్రీలో వినిపిస్తోంది. 'వారణాసి' కథ కూడా అత్యంత ఆసక్తికరంగా ఉండబోతున్నట్లు సమాచారం. రామాయణంలోని కొన్ని కీలక ఘట్టాలను ఆధారంగా తీసుకుని.. ప్రపంచాన్ని చుట్టే ఓ సాహసికుడి ప్రయాణంలా ఈ సినిమా తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది. టైమ్ ట్రావెల్ ఎలిమెంట్స్‌తో సాగే ఈ కథ వారణాసి నుంచి మొదలై కెన్యా, అంటార్కిటికా వరకు విస్తరించనుందట. ముఖ్యంగా రామాయణ యుద్ధం నేపథ్యంతో రూపొందిస్తున్న 25 నిమిషాల భారీ యాక్షన్ ఎపిసోడ్ ఈ సినిమాకే హైలైట్‌గా నిలుస్తుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ యుద్ధ సన్నివేశం కోసం దాదాపు 60 రోజుల పాటు షూటింగ్ నిర్వహించినట్లు సమాచారం. ఈ చిత్రంలో మహేష్ బాబు 'రుద్ర' అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నారని టాక్. ప్రియాంక చోప్రా 'మందాకిని' పాత్రలో నటిస్తుండగా.. మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ 'కుంభ' అనే ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. 'వారణాసి' 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇక నేటి నుంచి ప్రారంభమవుతున్న కొత్త షెడ్యూల్‌తో ఈ గ్లోబల్ ప్రాజెక్ట్ మరింత వేగంగా ముందుకు సాగనుంది.

మహాకాళేశ్వరుడి

సన్నిధిలో తమన్నా..

– భస్మ హారతిలో పాల్గొన్న నటి

ప్రముఖ నటి తమన్నా ఈ తెల్లవారుజామున మధ్యప్రదేశ్‌లోని ప్రసిద్ధ ఉజ్జయిని మహాకాళేశ్వర ఆలయాన్ని సందర్శించారు. బ్రహ్మ ముహూర్తంలో జరిగే అత్యంత పవిత్రమైన 'భస్మ హారతి' సేవలో ఆమె పాల్గొన్నారు. సాంప్రదాయ దుస్తులు ధరించి, తన స్నేహితురాలు, నిర్మాత ప్రజ్ఞా కపూర్‌తో కలిసి ఆమె స్వామివారిని దర్శించుకున్నారు. వేద మంత్రోచ్ఛారణలు, గంటల నాదాల మధ్య జరిగిన ఈ క్రతువులో తమన్నా అత్యంత భక్తిశ్రద్ధలతో లీనమై ప్రార్థనలు చేస్తున్న వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దర్శనం అనంతరం తమన్నా మీడియాతో మాట్లాడుతూ, "దైవ పిలుపు ఉన్నప్పుడే ఎవరైనా ఈ క్షేత్రాన్ని దర్శించుకోగలరు. ఈ రోజు భస్మ హారతిని వీక్షించే అవకాశం కలగడం నా అదృష్టం. అక్కడ కూర్చుని ఆ ఆధ్యాత్మిక ప్రకంపనలను అనుభూతి చెందడం ఒక గొప్ప శక్తిని ఇచ్చింది" అని తన సంతోషాన్ని పంచుకున్నారు. ఆలయ గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆమె, తన రాబోయే ప్రాజెక్టులు విజయవంతం కావాలని మొక్కుకున్నారు. సినిమాల విషయానికి వస్తే, తమన్నా త్వరలో సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి 'వ్యాన్' అనే ఫోక్‌లోర్ థ్రిల్లర్‌లో నటించబోతున్నారు. ఏక్తా కపూర్, టీవీఎఫ్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం 2026 ఆగస్టు 28న రక్షా బంధన్ కానుకగా విడుదల కానుంది. మధ్య భారతదేశంలోని దట్టమైన అడవుల నేపథ్యంలో, పురాతన ఇతిహాసాలు, దేవాలయాల చుట్టూ ఈ కథ సాగనుంది. దీపక్ మిశ్రా, అరుణభ్ కుమార్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.

పూడూరు లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ సర్కిల్ పరిధి పూడూరు– కిష్టాపూర్ డివిజన్ లోని పూడూరు గ్రామంలో మంగళవారం హనుమాన్ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హనుమాన్ ఆలయం వద్ద గ్రామ పురోహితులు గణపతి శర్మ,వెంకట్ శర్మ,సంపత్ శర్మల బృందం ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటగా గణపతి పూజ పుణ్యాహవచనము, మహాన్యాస పూర్వక అభిషేకం పంచామృతాభిషేకం, స్వామివారికి సింధూర లేపనం, గణపతి హోమం రుద్ర హోమం, మాన్య సూక్త హోమం, పూర్ణాహుతి వంటి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

అనంతరం నిర్వాహకులు భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఘనంగా జాతీయ డిమాండ్ల దినోత్సవం

మేడ్చల్(ప్రశ్న న్యూస్) జాతీయ డిమాండ్ల దినోత్సవాన్ని మేడ్చల్ లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు మేడ్చల్ మండల కార్యదర్శి ఎం .నరేష్ మాట్లాడుతూ పోరాటంలో ఉన్న కార్మికులకు సంఘీభావంగా దేశంలో, ముఖ్యంగా ఇటీవలి కాలంలో ఉత్తర, మధ్య భారతదేశంలో పెరుగుతున్న కార్మిక ప్రతిఘటనకు సంఘీభావంగా, 12 మే 2026ను జాతీయ డిమాండ్ల దినోత్సవంగా పాటించాలని కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర రంగాల సమాఖ్యలు, సంఘాల వేదిక కార్మిక సంఘాల పిలుపులో భాగంగా ఈ రోజు మెడిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపామన్నారు నోయిడా, గ్రేటర్ నోయిడా, మనేసర్, గురుగ్రామ్, ఫరీదాబాద్ జాతీయ రాజధాని ప్రాంతంలోని మరికొన్ని ప్రాంతాలలో సమ్మె చేస్తున్న కార్మికులపై ఉత్తర ప్రదేశ్ హర్యానాలో పోలీసులు జరిపిన క్రూరమైన అణచివేతను సీఐటీయూ మేడ్చల్ మండల కమిటీ ఖండిస్తున్నది అని అన్నారు. కార్పొరేట్ల ప్రయోజనాలకు ప్రభుత్వ యంత్రాంగం బహిరంగంగా అనుకూలంగా వ్యవహరిస్తూ, అమాయక కార్మికులు మరియు ప్రజలపై చేస్తున్న ప్రత్యక్ష దాడి ఇది అని అన్నారు. సమ్మె చేస్తున్న కార్మికులకు సంఘీభావంగా, అలాగే పారిశ్రామిక కార్మికులలోని వివిధ వర్గాల, ముఖ్యంగా కాంట్రాక్టు ఇతర అసంఘటిత వర్గాల వారి చిరకాల డిమాండ్లను సాధించుకోవడానికి, మే 12, 2026న దేశవ్యాప్తంగా డిమాండ్ల దినోత్సవంగా అని వివరించారు. గత మూడు నెలలుగా, ఉత్తర మధ్య భారతదేశంలోని చాలా ప్రాంతాలలో కాంట్రాక్టు పారిశ్రామిక కార్మికుల అమానుష దోపిడీకి వ్యతిరేకంగా పారిశ్రామిక కార్మికులు తీవ్రస్థాయిలో ప్రతిఘటనను చేపట్టారు. ఇది ఫిబ్రవరి 12 సార్వత్రిక సమ్మె స్ఫూర్తిని కొనసాగిస్తోందని హర్యానా, ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు హడావిడిగా చేసిన వేతనాల సవరణ, పోరాటాలు మాత్రమే ఫలితాలనిస్తాయని నిరూపిస్తోంది అని అన్నారు.ప్రకటించిన వేతన పెంపు ఒక బూటకం. జీవన వ్యయం ఒకేలా ఉన్నప్పటికీ, ఉత్తర ప్రదేశ్, హర్యానాలలో వేతనాలు ఢిల్లీ కంటే చాలా తక్కువగా ఉన్నాయన్నారు పెరుగుతున్న ద్రవ్యోల్బణంతో, కార్మికులకు కనీస వేతనం నెలకు కనీసం రూ. 26 వేల వేతనాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మెడిసిటీ యూనియన్ కార్యదర్శి శ్రీనివాస్, పరశురామ్, బాన్య, పోచయ్య, జగన్, వెంకటేష్,రాంచందర్, మీట్య నాయక్, నర్సింగ్ రావ్, భాగ్య, సక్కుబాయ్, రమేష్, సత్యనారాయణ, కమలమ్మ, మురళి, వెంకటమ్మ, ఆనంద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే డాక్టర్ సత్యం సాకారంతో సంక్షేమ పథకాల అమలు

- ప్రజా సంక్షేమమే లక్ష్యం దిశగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం

- కాంగ్రెస్ పార్టీ నేతలు : వెన్నెల రమణారెడ్డి, కొలుపుల ప్రవీణ్, కల్లెపల్లి చంద్రయ్య

- బూరుగుపల్లి లో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొలుపుల ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు వెన్నెల రమణారెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ కల్లెపల్లి చంద్రయ్య కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కళ్యాణ లక్ష్మీ, సీఎం సహాయ నిధి వంటి పథకాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం సహకారంతో అర్హులైన ప్రతి లబ్ధిదారుకి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే సత్యం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

మేడ్చల్ లో నారాయణ పాఠశాల సీజ్

- పాఠశాల ముందు యు ఎస్ ఎఫ్ ఐ ధర్నా

- అనుమతులు లేకుండానే అడ్మిషన్లు తీసుకుంటున్నారంటూ ఆరోపణలు

- పాఠశాలను సీజ్ చేసిన విద్యాశాఖ అధికారులు

మేడ్చల్ (ప్రశ్న న్యూస్) ఎట్టకేలకు మేడ్చల్ లోని నారాయణ పాఠశాలను సీజ్ చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా బహుళ అంతస్తులో పాఠశాలను ఏర్పాటు చేసి అడ్మిషన్లను పొందుతున్నారు అంటూ యు ఎస్ ఎఫ్ ఐ నాయకులు పాఠశాల ఆవరణలో ధర్నాకు దిగారు. పాఠశాలకు వ్యతిరేకంగా నినాదాలు

చేశారు. యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి వెంకట్ మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా అడ్మిషన్లను పొందుతూ

విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్నారు అంటూ ఆరోపించారు. ఈ విషయంలో ఇప్పటికే పలుమార్లు ఎంఈఓ డిఈఓ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తు ఆటలాడకుండా విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి స్కూల్ అనుమతులపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నిబంధనలను ఉల్లంఘించి

అడ్మిషన్లను పొందుతున్నట్లు తేలితే పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికార స్పందించకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

పాఠశాలను సీజ్ చేసిన విద్యాశాఖ అధికారులు

పాఠశాల ముందు యు.ఎస్.ఫ్ ఐ ఆందోళన చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న మేడ్చల్ ఎంఈఓ కార్యాలయ అధికారి శ్రీనివాస్ నారాయణ పాఠశాల వద్దకు చేరుకొని పాఠశాలను సీజ్ చేశారు. ముందుగా పాఠశాల ఏవోకు నోటీసులు అందజేసి పాఠశాలను సీజ్ చేశారు. సీజ్ చేసిన అనంతరం మూడు రోజులలో సమాధానం ఇవ్వకపోతే పోలీసులకు ఫిర్యాదు చేస్తామని శ్రీనివాస్ పేర్కొన్నారు.

మిషన్ మోడ్‌లో ధాన్యం సేకరణ పూర్తి చేయాలి

కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు

రైతులకు ఎక్కడా ఇబ్బంది కలగకుండా చూడాలి

కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో ప్రత్యక్షంగా పర్యవేక్షించాలి

: కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మిషన్ మోడ్‌లో పనిచేసి రాష్ట్రంలో ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్రంలో ధాన్యం సేకరణ ప్రక్రియ, పురోగతిపై వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ జిల్లాల్లో ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో తలెత్తిన ఇబ్బందులు, సమస్యలపై కలెక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని అధికారులకు స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి కొనుగోళ్ల తీరును పరిశీలించాలని సూచించారు. గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చూసుకోవడంతోపాటు కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు గోడౌన్స్ కు తరలించాలని ఆదేశించారు. ధాన్యం లోడ్ తరలించేందుకు ఒప్పందం మేరకు సరిపడా లారీలను అందుబాటులో ఉంచని కాంట్రాక్టర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించొద్దని, అవసరమైతే అలాంటి వారిపై క్రిమినల్ కేసులకూ వెనకాడొద్దన్నారు. ధాన్యం తరలింపునకు అవసరమైన వాహనాలను అందుబాటులో ఉండేలా చూడాలని రవాణా శాఖ కమిషనర్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు. సమస్య తీవ్రతను గుర్తించి జిల్లా కలెక్టర్లు సరైన చర్యలు తీసుకోవాలని, ప్రతీ అధికారి జవాబుదారీతనంతో వ్యవహరించాల్సిందేనన్నారు. నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్లపై చర్యలకూ ప్రభుత్వం వెనకాడదని హెచ్చరించారు. వివిధ ప్రాంతాల్లో గోడౌన్స్ సమస్య ఉన్నట్లు తెలుస్తోందని, అలాంటి ప్రాంతాల్లో అవసరాన్నిబట్టి తాత్కాలిక ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్లకు సీఎం సూచించారు. రైతుబజార్లు, ఫంక్షన్ హాల్స్‌ను ఎంగేజ్ చేసి ధాన్యాన్ని తరలించాలన్నారు. వెసులుబాటు ఆధారంగా అక్కడినుంచి గోడౌన్స్‌కు తరలించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. మొక్కజొన్న పంట ఎక్కువగా వచ్చే జిల్లాల కలెక్టర్లు కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడా రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట పోలీస్ సహాయం తీసుకుని కలెక్టర్లు ధాన్యం సేకరణ సాఫీగా జరిగేలాచూడాలని సూచించారు. ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్లపై కలెక్టర్లు ఎప్పటికప్పుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి రిపోర్ట్ పంపించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

అకాల నష్టాన్ని తగ్గించేందుకు ప్రత్యేక వ్యవస్థ

అకాల వర్షాలతో రైతులు నష్టపోకుండా ఉండేందుకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. అకాల వర్షాల సమయంలో కల్లాల వద్ద ధాన్యం తడవకుండా ఉండేందుకు అవసరమైన టార్పాలిన్లను రైతులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వాతావరణ శాఖ సూచనల ఆధారంగా ఎప్పటికప్పుడు రైతులను అప్రమత్తం చేసేందుకు మండల స్థాయిలో ఒక అధికారిని నియమించాలని, వాతావరణ సూచనలను రైతులకు చేరవేసేందుకు ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించారు. ప్రతీ ×ఖూ సెంటర్‌కు ఒక అధికారిని నియమించి కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలు తలెత్తకుండా చూడాలని తెలిపారు. ప్రతీ రైస్ మిల్లు దగ్గర ఒక బాధ్యతాయుతమైన అధికారిని నియమించి పర్యవేక్షించాలన్నారు. ధాన్యం లోడింగ్ లో జాప్యం జరగకుండా స్థానికంగా ఉన్న హమాలీలను గుర్తించి వారితో పని చేయించుకోవాలని తెలిపారు. ధాన్యం లోడ్ చేసిన వెంటనే రైతులకు రశీదు అందేలా చర్యలు తీసుకోవాలని, అలా చేస్తే తాలు, తరుగు పేరుతో అక్రమాలు జరగకుండా చూడొచ్చని చెప్పారు. లారీల కొరతను అధిగమించేందుకు దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో ట్రాక్టర్లు, ఇతర వాహనాలను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచారు. కలెక్టర్లు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయని, ఏ సమస్య వచ్చినా కలెక్టర్లు బాధ్యత తీసుకుని పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు, వివిధ జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

పంట కొనుగోళ్లపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలి: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో కలెక్టర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. జిల్లాల్లో ఎక్కడ సమస్యలున్నా ప్రభుత్వం దృష్టికి తీసుకురావలని, ప్రభుత్వం సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన అన్ని సహాయ, సహకారాలను అందిస్తుందని తెలిపారు. ధాన్యం సేకరణ విషయంలో ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అందించేందుకైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.

రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు: మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు

దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్పష్టం చేశారు. గతంలో ఎన్నడూ లేనంతగా రికార్డు స్థాయిలో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిందన్నారు. సరిహద్దు రాష్ట్రాల రైతులు కొంత మంది ధాన్యాన్ని తెలంగాణలో కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నారని, దీంతో కొన్నిచోట్ల సమస్యలు తలెత్తుతున్నాయని మంత్రి అభిప్రాయపడ్డారు. సరిహద్దు రాష్ట్రాల రైతులు ధాన్యం తీసుకురాకుండా సంబంధిత జిల్లా కలెక్టర్లు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ నెలాఖరులోగా ధాన్యం సేకరణ ప్రక్రియను పూర్తి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు.

హిందూ ఏక్తా యాత్రకు భారీగా తరలిన వేములవాడ బీజేపీ నాయకులు

వేములవాడ (ప్రశ్న న్యూస్) కరీంనగర్‌లో మంగళవారం నిర్వహించిన హిందూ ఏక్తా యాత్రకు వేములవాడ నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు.

ఈ సందర్భంగా వేములవాడ పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ, 16 సంవత్సరాల క్రితం కార్పొరేటర్‌గా ఉన్న సమయంలోనే బండి సంజయ్ కుమార్ హిందువుల ఐక్యత కోసం హిందూ ఏక్తా యాత్రను ప్రారంభించారని తెలిపారు. హిందువులంతా ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.

నాయకుడు మల్లికార్జున్ మాట్లాడుతూ, హిందూ జాగృతి కోసం నిర్వహిస్తున్న ఈ యాత్రకు 16 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బయలుదేరడం ఆనందంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో సంటి మహేష్, కోల కృష్ణస్వామి, మహంకాళి శ్రీను, చిక్కుడు మల్లేశం, బోనాల శివ, అన్నం నరసయ్య, ఖడ్గం శ్రీనివాస్, కోట్లాల్ల సాయి, నేరెళ్ల సాయి కిరణ్, శ్రీనివాస్, చిట్యాల రాజు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బోయినిపల్లిలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాల చెక్కుల పంపిణీ

బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం కళ్యాణలక్ష్మి, సీఎం సహాయనిధి, రైతు భీమా చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఎండి షరీఫ్ మొయినోద్దీన్ మాట్లాడుతూ మండలంలో 57 మందికి రూ.57,06,612 విలువగల కళ్యాణలక్ష్మి చెక్కులు, 130 మందికి రూ.35,54,200ల సీఎం సహాయనిధి చెక్కులను అందజేసినట్లు తెలిపారు. అలాగే వివిధ కారణాలతో మృతి చెందిన ఐదుగురు రైతుల కుటుంబాలకు రైతు భీమా పథకం కింద రూ.5 లక్షల చొప్పున చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు మండలంలో 287 కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పలువురికి సీఎం సహాయనిధి మంజూరైనట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, సర్పంచ్ నల్లమోహన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమరెడ్డి మహేశ్వర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, ఎంపీడీఓ జయశీల, ఆర్ఐ మనోజ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి ప్రణీత, వివిధ గ్రామాల సర్పంచులు, జీపీఓలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

మిలర్లతో కుమ్మక్కు క్వింటల్‌కు

3 కేజీల వరకు కట్టింగ్

- వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతుల దోపిడీకి తెరలేపారన్న ఆరోపణలు
- ఒక్కటైనా సెంటర్ నిర్వహకులు, సొసైటీ లో పని చేసే వర్కర్స్
- నిండా మునుగుతున్న రైతులు
- లక్షల నుండి కోట్లల్లో దోపిడీ చేస్తున్నట్టు రైతుల్లో గుసగుసలు
- ఏ ప్రభుత్వం వచ్చినా రైతును నిండా ముంచుడే.
- వడ్ల కొనుగోలు కేంద్రాల్లో అసలు ఏం జరుగుతుంది
- రైతుల గోస ఎవరు పట్టించుకోరా.?
- రైతులను నిలువునా ముంచు తున్న దోపిడిదారులు
- సెంటర్ నిర్వాహకులు, సొసైటీ వర్కర్లు, మిల్లర్ల మధ్య గుట్టు ఒప్పందమా.?
- రైతు చెమటను కిలోల లెక్కన దోచేస్తున్న దందా.?

"రైతు ప్రభుత్వమని చెప్పుకునే పాలకులు రైతు బాధలు పట్టించుకోరా.?

ముఖ్యమంత్రి నేను రైతు బిడ్డను రైతుల సమస్యలు తెలుసు అని చెబుతున్నారు కానీ వాస్తవ పరిస్థితి చూస్తే రైతుల కష్టాలను పాలకులు పట్టించుకోరా అంటూ రైతులు ప్రశ్నిస్తున్నారు. పంట పండించడానికి రైతు ఎండలో ఎండి, వానలో తడిసి శ్రమిస్తుంటే, కొనుగోలు కేంద్రాల్లో కొందరు మధ్యవర్తులు దోపిడీకి తరలిపి రైతుల కష్టాన్ని దోచుకుంటూ కోట్ల రూపాయల దందా సాగిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ కటింగ్‌ల ద్వారా లక్షల నుంచి కోట్ల రూపాయల వరకు దోపిడీ బహిరంగంగా జరుగుతోందనే గుసగుసలు రైతుల్లో వినిపిస్తున్నాయి.కొంతమంది రైతులు ఈ కటింగ్ దోపిడిని భరించలేక తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురాకుండా పొలాల దగ్గరే నిల్వ ఉంచుకుంటున్న పరిస్థితి ఏర్పడింది.

"క్వింటాల్‌కు రెండు నుండి ఈ కిలోల వరకు కటింగ్ తప్పనిసరి" అన్నట్టుగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో పారదర్శక తూకాలు నిర్వహించాలని, రైతుల నుంచి ఒక్క గింజ కూడా అక్రమంగా కోయకుండా రేవంత్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి వడ్ల, మక్కల కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న అక్రమాలను అరికట్టకపోతే రైతులు పెద్ద ఎత్తున ఆందోళనలకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. రైతు సంఘాలు, ప్రజా సంఘాలు, మేధావులు, రాజకీయ విశ్లేషకులు కూడా ఈ వ్యవహారంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతును అన్నదాతగా పొగిడే ప్రభుత్వం, అదే రైతు కళ్లముందే దోపిడీకి గురవుతుంటే ఎందుకు మౌనం పాటిస్తోందన్న ప్రశ్న ఇప్పుడు తెలంగాణ రైతాంగంలో పెద్ద చర్చగా మారింది. మరి ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి రైతుల దోపిడిని ఎలా అరికడతారో వేచి చూడాలి.

హైదరాబాద్(ప్రశ్న న్యూస్) ఆరునెలలు కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తే రైతుకు గిట్టుబాటు ధర దక్కడం లేదు. పైగా "కటింగ్" పేరుతో క్వింటాల్‌కు రెండు నుండి మూడు కిలోల చొప్పున వడ్లను కోసేస్తూ రైతుల రక్తాన్ని పీలుస్తున్నారనే తీవ్ర ఆరోపణలు తెలంగాణ పరిధిలో వినిపిస్తున్నాయి. రైతుల చెమటను మిల్లర్లతో కుమ్మక్కైన కొందరు దోపిడీదారులు బహిరంగంగా దోచుకుంటున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని రైతులు మండిపడుతున్నారు. కొన్ని కొనుగోలు సెంటర్లో మహిళలు ఉండడంతో వాళ్ల బెదిరింపులు అంతా ఇంతా కాదు ఎవరైనా రైతులు గట్టిగా మాట్లాడితే వారిపై తప్పుడు కేసులు పెట్టి వాళ్ళని భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. పలు మండలాలలో వడ్ల, మక్కల కొనుగోలు కేంద్రాల్లో ఈ దోపిడీ యథేచ్ఛగా కొనసాగుతోందని నాణ్యత తగ్గిందని, రంగు మారిందని ఇలా దోచుకోవడానికి రకరకాల పేర్లు పెట్టి మరి దోచుకుంటున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా సెంటర్ నిర్వహకులు, వ్యవసాయ సహకార సంఘాల్లో పని చేసే కొందరు వర్కర్లు, మిల్లర్లు కలిసి యదేచ్ఛగా దోపిడీ చేస్తూ రైతులపై భారీ భారం మోపుతున్నారని ఆరోపిస్తున్నారు. "మిల్లర్ కటింగ్" పేరుతో క్వింటాల్‌కు రెండు నుండి మూడు కిలోలు తగ్గించి తూకం వేస్తుండటంతో చిన్న రైతు నుంచి పెద్ద రైతు వరకు వేలల్లో నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక రైతు పది ఎకరాల్లో పంట పండించి వందల క్వింటాళ్ల ధాన్యం తీసుకొస్తే, ఈ అక్రమ కటింగ్‌ల కారణంగా ఏకంగా రూ.30 నుండి 50 వేల వరకు దాదాపుగా నష్టపోతున్న పరిస్థితి నెలకొన్నదని రైతులు పేర్కొంటున్నారు. ఇప్పటికే పెట్టుబడులు, ఎరువులు, కూలీల ఖర్చులతో అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతు, ఇప్పుడు కొనుగోలు కేంద్రాల వద్ద జరుగుతున్న దోపిడీతో పూర్తిగా కుంగిపోతున్నారు. రైతుకు మిగిలేది గుండు సున్నా మాత్రమేనని పలువురు రైతులు వాపోతున్నారు.

జోరుగా బెల్ట్ షాపులు

మొద్దు నిద్రలో మంథని ఎక్సైజ్ శాఖ

- మంథనిలో ఎక్సైజ్ శాఖ ఉన్నట్టా. ?లేనట్టా.? - మంథనిలో మహనీయుల విగ్రహాల చుట్టూ విచ్చలవిడిగా బెల్ట్ షాపులు
- బానిసలుగా మారి జీవితాలను,కుటుంబాలను నాశనం చేసుకుంటున్నా మందు బాబులు

మంథని (ప్రశ్న న్యూస్) పెద్దపల్లి జిల్లా మంథని ప్రాంతంలో ఎక్సైజ్ శాఖ అందుబాటులో లేకపోవడంతో అదే అవకాశం గా భావిస్తున్న కొంతమంది వ్యక్తులు ఏదేచ్ఛగా బెల్ట్ షాపులను విచ్చలవిడిగా ప్రారంభిస్తున్నారు.అధికారుల పర్యవేక్షణ కరువవడం తో కిరాణా దుకాణాల మాదిరి బెల్ట్ షాపులు ఎక్కడపడితే అక్కడ యదేచ్ఛగా నిర్వహిస్తున్నారు.దీంతో మందుబాబులకు రాత్రి పగలు తేడా లేకుండా జనావాసాల మధ్యలో మద్యం అందుబాటులో ఉండడంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

ఏ సమయంలో పడితే ఆ సమయంలో మందుబాబులు మద్యం సేవిస్తూ రోడ్లపై వస్తుండడంతో మహిళలు కనీసం బయట పనులు నిర్వహించుకోలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. బెల్ట్ షాపులను నిర్వహించాలంటే ఎక్సైజ్ శాఖ అనుమతితో నిర్ణిత సమయంలో నిర్వహించుకునే వెసులుబాటు ఉన్నప్పటికీ వాటిని పక్కనపెట్టి 24 గంటలు అందులో బాటులో ఉంచుతూ ఇష్టానుసారంగా బెల్ట్ షాపు యజమానులు మద్యాన్ని ఏరులై పారిస్తున్నారు.పిలిస్తే పలుకుతా అనే రీతిలో బెల్ట్ షాపులు అందుబాటులో ఉండడంతో ఎప్పుడు పడితే అప్పుడు మందుబాబులు మద్యం సేవిస్తూ, శాంతి భద్రతలకు పూర్తి విఘాతం కలిగిస్తున్నారు. సాక్షాత్తు మంత్రి నియోజకవర్గం మంథని లో మహనీయుల విగ్రహాల ముందే యదేచ్ఛగా మద్యం దుకాణాలతో పోటీ పడుతూ బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు అంటే ఎక్సైజ్ శాఖ అధికారుల పర్యవేక్షణ ఎంతవరకు ఉందో అర్థం చేసుకోవచ్చు.ఎవరికి అందాల్సినంత వారికి అందుతుండడంతో అధికారులు అంటిముట్టనట్టుగా వ్యవహరిస్తున్నట్టు జోరుగా చర్చ జరుగుతోంది.గ్రామాలలో ఉండే గుడుంబా స్థావరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పే అధికారు లు ఇష్టానుసార రీతిలో వైన్ షాపుల మాదిరి బెల్ట్ షాపులు నిర్వహించే వ్యక్తులపై ఇటువంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది.ఏ సమయంలోనైనా బెల్ట్ షాప్ ల ద్వారా మద్యం అందుబాటులో ఉండడం దీనికి తోడు డబ్బులు లేకున్నా ఉద్దేర గా సైతం మద్యం దొరుకుతుండడంతో యువత బానిసలుగా మారి జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటూ, తిరిగి డబ్బులు కట్టలేని పరిస్థితిలో దొంగతనాలకు పాల్పడుతూ కుటుంబ వ్యవస్థను నాశనం చేసుకుంటున్నారు. మంథనిలో ఎక్సైజ్ శాఖ ఉన్నట్టా.? లేనట్టా.? అని ప్రజలు రకరకాలుగా చర్చించుకుంటున్నారు. ఇక్కడకార్యాలయం అందుబాటులో లేనప్పటికీ అధికారులైన అందుబాటులో ఉండాలని, మంథని లోపల బెల్ట షాపులు, బయట ఆప్కారి శాఖ అధికారులు అన్నట్టు మారింది పరిస్థితి. అధికారుల బాధ్యతారాహిత్యంతో మంథని పట్టణంలో పుట్టగొడుగుల్లా విస్తరించిన బెల్టు షాపులపై ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ ఉన్నత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు. రాజకీయ విశ్లేషకులు కోరుతున్నారు.

కోర్టుకు హాజరు కావాలంటూ

కవితకు నోటీసులు

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో రైల్ రోకో
- కవితపై కేసు నమోదు చేసిన రైల్వే పోలీసులు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) టీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల కవితకు బిగ్ షాక్ తగిలింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ప్రధాన డిమాండ్‌తో కామారెడ్డిలో రైల్‌రోకో నిర్వహించిన కవితపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు. రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగించడం, నిబంధనలను ఉల్లంఘించడం వంటి కారణాలతో ఆమెతో పాటు మరో 12 మందిపై రైల్వే యాక్ట్‌లోని యూ/సెక్షన్ 147, 74(ఏ) కింద కేసులు నమోదైన సంగతి తెలిసిందే. ఈ కేసు విచారణలో భాగంగా సికింద్రాబాద్‌లోని సెకండ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు కవితకు సమన్లు జారీ చేసింది. రేపు(బుధవారం) ఉదయం 10.30 గంటలకు వ్యక్తిగతంగా కోర్టుకు హాజరు కావాలని న్యాయస్థానం ఆదేశించింది.

- కవితకు కోర్టు సమన్లు

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. టీఆర్ఎస్ అధినేత కవితకు కోర్టు సమన్లు జారీ చేసింది. బుధవారం వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని జారీ చేసింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో రైల్ రోకో చేసిన తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) చీఫ్ కల్వకుంట్ల కవితపై రైల్వే చట్టం కింద కేసులు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసు దర్యాప్తులో భాగంగా కోర్టుకు హాజరు కావాలని సమన్లు జారీ చేశారు. బుధవారం ఉదయం 10.30 గంటలకు సికింద్రాబాద్ లోని సెకండ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టులో హాజరుకావాలని సమన్లలో పేర్కొన్నారు. ఇకపోతే 2025 నవంబర్ 28న కామారెడ్డి జిల్లా కేంద్రంలో టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో రైల్ రోకో చేపట్టారు. తెలంగాణ అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదించి పంపిన బీసీ బిల్లులకు వెంటనే ఆమోదం తెలుపాలని డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే.

పరీక్ష రద్దు కేంద్రం వైఫల్యం

- కేంద్రంపై కేటీఆర్ తీవ్ర విమర్శలు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) వైద్య విద్య జాతీయ అర్హత పరీక్ష (నీట్-యూజీ) 2026 పరీక్ష రద్దుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. లక్షలాదిమంది విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని ధ్వజమెత్తారు. ప్రశ్నాపత్రం లీకేజీ కారణంగా పరీక్ష రద్దు పరిస్థితి రావడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యమని అన్నారు. ఇది కేంద్రానికి సిగ్గుచేటు అన్నారు. ఎన్డీయే వైఫల్యం విద్యార్థులకు శాపంగా మారిందని అన్నారు. ఏకంగా వందకు పైగా ప్రశ్నలు పరీక్షకు ముందు రోజే లీక్ అయ్యాయని ఆరోపించారు. కష్టపడి చదివిన విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటమాడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024లో కూడా ప్రశ్నాపత్రం లీకైందని గుర్తు చేశారు. ఎన్డీయే ప్రభుత్వం వైఫల్యం వల్లే మరోసారి అలాంటి పరిస్థితి వచ్చిందని దుయ్యబట్టారు. నీట్ పేపర్ లీకేజీ, పరీక్ష రద్దుపై తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి స్టాలిన్ కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. పేపర్ లీకేజీతో లక్షలాది మంది విద్యార్థులు మానసిక వేదనకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ పరీక్ష లీకేజీతో ప్రతి దశలో మోసాలు కనబడుతున్నాయని విమర్శించారు. నీట్ పరీక్ష వ్యవస్థే పెద్ద కుంభకోణమని, ప్రతి సంవత్సరం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. ప్లస్ టూ పరీక్షల్లో స్కోర్ ఆధారంగా ఎంబీబీఎస్ సీట్లు కేటాయించే పాత విధానం తిరిగి అమలు చేయాలని డిమాండ్ చేశారు.

వడేపల్లి రైస్ మిల్లులో

పీడీఎస్ బియ్యం స్వాధీనం

- 200 క్వింటాళ్లకు పైగా సన్నబియ్యం పట్టివేత
- మిల్ నిర్వాహకుడిపై కేసు నమోదు

గజ్వేల్ (ప్రశ్న న్యూస్) సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని వడేపల్లి గ్రామంలో ఉన్న సాయి వీరభద్ర రైస్ మిల్లులో అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఈటీఎఫ్ బృందం, సిద్దిపేట ఏసీఎస్ఓ, రాయపోల్ పోలీస్ స్టేషన్ అధికారులతో కలిసి సంయుక్తంగా రైస్ మిల్లుపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుమారు 200 క్వింటాళ్లకు పైగా పీడీఎస్ సన్నబియ్యం (ఎఫ్ఆర్‌కే కర్నల్స్ కలిగిన బియ్యం) 137 గన్నీ సంచులు, 341 మల్టీకలర్ ప్లాస్టిక్ సంచుల్లో అక్రమంగా నిల్వ ఉంచినట్లు అధికారులు గుర్తించారు. అనంతరం బియ్యాన్ని స్వాధీనం చేసుకుని పంచనామా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిపేట ఏసీఎస్ఓ సాయి రవి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా పంపిణీ వ్యవస్థకు చెందిన బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేయడం, తరలించడం వంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైస్ మిల్ నిర్వాహకుడు రత్నాకర్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో డీఎస్పీ వెంకటేశం, సీఐ బి. పాండరి, ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఏసీఎస్ఓ సాయి రవి, రాయపోల్ ఎస్‌హెచ్ఓ కె. మానస తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.no : 12-13-1282, Flat No : 407, Mehtab Arcade, Tarnaka Main Road, Opp.Ganesh Temple, Secunderabad - 500017, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588